NEWS LINE తెలుగు

ఇది తెలంగాణం

తెలుగు దినపత్రిక

www.newslinetelugu.com

Read share follow
www.newslinetelugu.com
NewsLineTelugu
News-Line-Telangana
NewsLineTelugu
#newslinetelugu

సంపుటి-1, సంచిక - 314, పేజీలు:04 వెల:4/- హైదరాబాద్, శుక్రవారం, 03.05.2024

మార్ఫింగ్ దొంగలు..
ఫేక్ కాంగ్రెస్..!

తెలంగాణ కాంగ్రెస్ ఫేక్ ఫ్యాక్టరీ గుట్టు రట్టు..!

అమిత్ షాపై ఫేక్ వీడియోతో దొరికిపోయిన దొంగలు
గతంలోనూ సోషల్ మీడియాలో అనేక ఫేక్ పోస్టులు
గత సంవత్సరం అసెంబ్లీ పోలింగ్ రోజు..
కాంగ్రెస్ సోషల్ మీడియాలో కేటీఆర్ ఫేక్ వీడియో
ఫేక్‌లు, మార్ఫింగుల్లో ఆరితేరిన కాంగ్రెస్ సోషల్ మీడియా
జర్నలిస్ట్ శంకర్ గురించీ మార్ఫింగ్ పోస్ట్ లు
"తెలంగాణం" పత్రిక క్లిప్పింగులనే మార్ఫింగ్ చేసిన కాంగ్రెస్
ఇప్పుడు కేంద్ర హోంశాఖ మంత్రి వీడియోనే మార్ఫింగ్
నిందితుల కోసం రంగంలోకి దిగిన ఢిల్లీ పోలీసులు
రక్షించే ప్రయత్నాల్లో సర్కారు పెద్దలు, రాష్ట్ర పోలీసులు..!

తెలంగాణ పోలీసుల అదుపులో కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జ్ లు

> తెలంగాణ కాంగ్రెస్ ఫేక్ ఫ్యాక్టరీ గుట్టు రట్టయ్యింది. రాష్ట్రంలో కొన్ని నెలలుగా ఫేక్ వీడియోలు, ఫేక్ ఫొటోల ప్రచారం పెరిగింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇది మరీ పెరిగిపోయింది. గతంలో బీజేపీకి ఫేక్ ఫ్యాక్టరీ అనే పేరుండేది. కానీ తెలంగాణ కాంగ్రెస్ ఆ రికార్డును తిరగరాసింది. అతిపెద్ద ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీగా అవతరించింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ఫేకుడు బ్యాచ్ చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావు. ఇప్పటికీ ఆ ఫేక్ ఫ్యాక్టరీలు యాక్టీవ్ గానే ఉన్నాయి. అయితే.. ఈ ఫేక్ బ్యాచ్ వెళ్లి.. సీనియర్ ఫేక్ బ్యాచ్ అయిన బీజేపీపై పడటంతో కథ అడ్డం తిరిగింది.

తెలంగాణం, హైదరాబాద్(మే 02) : ఫేక్ న్యూస్ లు తయారు చేయడం, వీడియోలు మార్ఫింగ్ చేయడంలో ఆరితేరిన కాంగ్రెస్ కు పెద్దషాక్ తగిలింది. ఏకంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వీడియోను మార్ఫ్ చేయడంతో అసలు వ్యవహారం మొదలైంది. రాష్ట్ర కాంగ్రెస్ అధికారిక ఎక్స్ హ్యాండిల్ లో పాటు, కాంగ్రెస్ సోషల్ మీడియా సభ్యుల హ్యాండిల్స్ లో మార్ఫింగ్ చేసిన వీడియో ప్రత్యక్షమైంది. దీనిని బీజేపీ సీరియస్ గా తీసుకుంది. ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. నిందితులను వెతుక్కుంటూ వారు హైదరాబాద్ కు వచ్చారు. అయితే.. ఫేక్, మార్ఫింగ్ వీడియోలు, ఫొటోల తయారీలో కాంగ్రెస్ సోషల్ మీడియా పీహెచ్డీ చేసినట్టుగా కనిపిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు నుంచి రాష్ట్రంలో ఫేక్ ఫొటోలు, మార్ఫింగ్ చేసిన వీడియోల తాకిడి పెరిగింది. ఏపీకి చెందిన వారి పేర్లతో, తెలుగుదేశం పార్టీ పేరుతో ఉన్న ఎక్స్ హ్యాండిల్స్ లో ఫేక్ వార్తలు, ఫొటోలు, వీడియోలు సర్క్యులేట్ చేస్తున్నారు. ఇప్పటికీ అదే కొసాగుతోంది. ఏకంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారిక ట్విట్టర్ హ్యాండిల్ లో.. కేసీఆర్ కు వ్యతిరేకంగా కేటీఆర్ మాట్లాడినట్టుగా ఓ ఫేక్ వీడియోను పోస్ట్ చేశారు. దీనిపై బీఆర్ఎస్ పార్టీ ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు చర్యలు లేవు. కానీ ఇప్పుడు అమిత్ షా పై ఫేక్ వీడియో బయటకు రాగానే ఢిల్లీ పోలీసులు రంగప్రవేశం చేశారు. ఈ ఫేక్ ఫ్యాక్టరీలో

మిగతా 2 లో >>>

బస్సు యాత్ర మళ్లీ షురూ!

నేడు రామగుండంలో కేసీఆర్ రోడ్ షో
రాత్రి 8 గం.ల నుంచి కొనసాగనున్న ప్రచారం
అనంతరం ప్రారంభం కానున్న కేసీఆర్ బస్సు యాత్ర

తెలంగాణం, హైదరాబాద్(మే 02): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్ర నేటి నుంచి మళ్లీ ప్రారంభం కానుంది. 48 గంటల పాటు కేసీఆర్ ప్రచారంపై ఎన్నికల సంఘం విధించిన నిషేధం ఇవాళ రాత్రి 8 గంటలతో ముగియనుంది. అనంతరం యథావిధిగా బస్సు యాత్ర కొనసాగనున్నది. బుధవారం రాత్రి 8 గంటల నుంచి 48 గంటలు పాటు వర్తించేలా ఉత్తర్వులు జారీ చేసింది. నిషేధం అమలులో ఉన్న సమయంలో బహిరంగ సభలు, ప్రదర్శనలు, ర్యాలీలు, ఇంటర్వ్యూలు, రోడ్‌షోలు, మీడియాలో బహిరంగంగా మాట్లాడొద్దని సూచించింది. ఎలక్ట్రానిక్, సోషల్, ప్రింట్ మీడియాల ద్వారా ఎక్కడా ఎలాంటి ప్రచారం నిర్వహించకూడదని కూడా చెప్పింది. మహబూబాబాద్ పట్టణంలో ప్రచారంలో ఉండగా ఎన్నికల సంఘం అధికారులు కేసీఆర్ బస్ యాత్ర దగ్గరకు చేరుకొని ఉత్తర్వులు అందజేశారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు బుధవారం రాత్రి 8 గంటలకు ముందుగానే కేసీఆర్ ముగించుకొని ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలోని నివాసానికి వెళ్లిపోయారు. తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. మహబూబాబాద్‌లో రోడ్‌షో నిర్వహించి.. వరంగల్‌లో బస చేయాల్సి ఉంది. అనంతరం గురువారం కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో రోడ్ షో నిర్వహించి..

మిగతా 2 లో >>>

రేవంత్ రెడ్డే ఫేక్..!

ఫేక్‌గాళ్లను జైల్లో పెట్టాలి

ఫేక్ నోటీసులు సృష్టించిందే రేవంత్
ఆధారాలు బయటపెట్టిన కేటీఆర్
వాస్తవాలు చెబితే అరెస్ట్ చేస్తారా అని ప్రశ్న
క్రిషాంక్ పై కక్షతోనే కేసు పెట్టారని కామెంట్
కేసీఆర్ ప్రచార నిషేధంపైనా ఆగ్రహం
బీజేపీ మత విద్వేశాలు రెచ్చగొడుతోంది
రేవంత్ బూతులు మాట్లాడుతున్నారు
కాంగ్రెస్ పై ఈసీకి 27 ఫిర్యాదులు చేశాం
బీజేపీ, కాంగ్రెస్ నేతలపై చర్యలేందుకులేవు..?

తెలంగాణం, హైదరాబాద్ (మే 2): ఫేక్ నోటీసులు సృష్టించిన సీఎం రేవంత్ రెడ్డిని జైల్లో పెట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఫేక్ నోటీసులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఇటీవల ఓయూలో కరెంటు, నీళ్ల సమస్య ఉందని హాస్టల్‌ను మూసివేస్తున్నట్లు చీఫ్ వార్డెన్ సర్క్యులర్ జారీ చేసినట్లు తెలిపారు. ఇదే విషయాన్ని కేసీఆర్ తన ట్విట్టర్

మిగతా 2 లో >>>

ఈ సారి కొమురెల్లి
మల్లన్న వంతు

రుణమాఫీపై
మరోసారి ఒట్టేసిన రేవంత్ రెడ్డి
నీలం మధును గెలిపిస్తే..
ముదిరాజ్ బిడ్డకు
మంత్రి పదవిచ్చే బాధ్యత నాది
అద్దంకి, నేను వేర్వేరు కాదు..
మేమిద్దరం ఒక్కటే
సిద్దిపేటలో సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణం, సిద్దిపేట(మే 02): రైతు రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఒట్టేశారు. ఈసారి ఆయన కొమురవెల్లి మల్లన్న సాక్షిగా రుణమాఫీ చేసి తీరతామన్నారు. సిద్దిపేటలో మాట్లాడిన ఆయన.. ఇందిరాగాంధీ

మిగతా 2 లో >>>

ఏటా రూ. 40వేల కోట్ల టార్గెట్

రాష్ట్రాన్ని దోచుకోవడంపై రీసెర్చ్ చేసిన రేవంత్
'రాహుల్ రేవంత్ రియల్ ఎస్టేట్ ట్యాక్స్' వసూళ్లు
బీజేఎల్పీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

తెలంగాణం, హైదరాబాద్(మే 02): సీఎం రేవంత్ రెడ్డిపై బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన రేవంత్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని ఎలా దోచుకోవాలనేదానిపై రేవంత్ రీసెర్చ్ చేశారని ఆయన ఎద్దేవా చేశారు. సీఎం అయిన మరుక్షణం నుండే దోచుకోవడం ప్రారంభించారని వ్యాఖ్యానించారు. ఏటా రూ. 40 వేల కోట్లు దోచుకోవాలని రేవంత్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బిల్డర్ల నుంచి ట్రిపుల్ ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. నేరుగా డబ్బులే వసూలు చేస్తున్నారని.. ట్రిపుల్ ఆర్ అంటే రాహుల్, రేవంత్ రియల్ ఎస్టేట్ దందా అని మహేశ్వర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఏడాది కడుపుకట్టుకుంటే రూ.40 వేల కోట్ల దోపిడీ ఆపి రుణమాఫీ చేస్తానని రేవంత్ బహిరంగంగానే చెబుతున్నారని అన్నారు.

ఎక్కడెక్కడ అవినీతి చేయొచ్చో అనే అంశంపై కూడా సీఎం రీసెర్చ్ చేశారని మహేశ్వర్‌రెడ్డి విమర్శించారు.

అభివృద్ధి కావాలా.. విధ్వంసం కావాలా?

కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు
బీజేపీవి గారడీ మాటలు
కార్యకర్తల సమావేశంలో వినోద్ కుమార్

తెలంగాణం, తిమ్మాపూర్(మే 02): కాంగ్రెస్ హామీలపై కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ నిలదీశారు. ఆరు గ్యారెంటీల పేరుతో మాయమాటలు, మోసపూరిత హామీలు చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు. ఇప్పుడు బీజేపీ దేవుడి పేరు చెప్పి గారడీ మాటలతో ప్రజలను మోసం చేయాలని చూస్తుందని అన్నారు. పదేళ్ళలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ అభివృద్ధి సాధించిందని, ఇప్పుడు కాంగ్రెస్,

మిగతా 2 లో >>>

పక్కింటోళ్లు కూడా ఇస్తలేరు!

కాంగ్రెస్ వచ్చాకే ఈ ఇబ్బందులు
తాగునీళ్లపై మహిళ ఆవేదన
వైరల్ అవుతున్న మహిళ మాటలు

తెలంగాణం, వెబ్ డెస్క్(మే 02): కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గుక్కెడు మంచినీళ్లకు ఇబ్బందులు పడాల్సి వస్తోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పంట పొలాలు పూర్తిగా ఎండిపోయాయని, గతంలో వచ్చినట్లుగా మిషన్ భగీరథ నీళ్లు కూడా రావడం లేదని, రేవంత్ రెడ్డి సర్కార్‌పై ఓ మహిళ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. గ్రామాల్లో తాము అనుభవిస్తున్న కష్టాలను వివరించింది. కాంగ్రెస్ వచ్చినప్పటి నుంచి తాగడానికి కూడా నీళ్లు దొరకట్లేవన్నారు. వచ్చే కొన్ని నీళ్లు కూడా తోటకు పారబెట్టుకుంటున్నారని.. వాళ్లను అడిగితే తోట ఎండబెట్టి నీళ్లు ఇవ్వాలా అని ఇస్తలేరని వాపోయారు. ఈ కాంగ్రెస్ వచ్చినప్పటి నుండి పక్కింటోళ్లు కూడా తాగడానికి నీళ్లు ఇవ్వట్లేదన్నారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

తెలుగోడి బ్యాటింగ్ అదుర్స్
ఉప్పల్ లో రైజర్స్ గ్రాండ్ విక్టరీ..!

8 లో >>>

పైసల కోసం విషపు కూతలు..!

తెలంగాణపై మరోసారి RTV రవిప్రకాష్ కుట్రలు

తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు
తెలంగాణ వాదమే లేదని ప్రచారం చేసేలా సర్వేలు
తాజా సర్వేతో మరోసారి బయటపడిన వక్రబుద్ధి
ముందు నుంచీ రాష్ట్రంపై రవిప్రకాష్ అక్కసు
రాష్ట్రం ఏర్పడిన రోజూ విషం చిమ్మిన వ్యక్తి
తెలంగాణ తొలి ఎమ్మెల్యేలపై నీచపు రాతలు
టాబ్‌లు ఇస్తే ఏడ పెట్టుకుంటారంటూ వార్తలు
కల్లుతాగిన కోతులంటూ చిల్లర వెకిలి వేషాలు
గలీజు రాతలపై చర్యలు తీసుకుంటే..
మీడియాపై ఆంక్షలంటూ గగ్గోలు
టీవీ9 నుంచి వెళ్లగొట్టారంటూ గత ప్రభుత్వంపై కక్ష
జర్నలిస్టులతో కాళ్లు మొక్కించుకున్న రవిప్రకాష్
చిరంజీవి కూతురి ప్రేమ వ్యవహారంలోనూ అత్యుత్సాహం

> ఆయన.. తానొక జర్నలిస్ట్ అని ప్రచారం చేసుకుంటారు. తెలుగు మీడియాలో తనను మించిన వారు లేరని గప్పాలు కొట్టుకుంటారు. కానీ తెలంగాణ అంటే మాత్రం ఆయనకు గిట్టదు. ఆ మాట వింటేనే చిర్రెత్తిపోతారు. రాష్ట్రం ఏర్పడిన రోజు స్వయంగా టీవీ9 తెరపై తన అక్కసు మొత్తం వెల్లగక్కారు. రాష్ట్ర తొలి అసెంబ్లీ సమావేశాలు జరిగితే ఎమ్మెల్యేలపై నీచంగా రాతలు రాయించారు. తప్పుడు రాతలపై చర్యలు తీసుకుంటే మీడియా గొంతు నొక్కుతున్నారంటూ గగ్గోలు పెట్టారు. ఇప్పుడు మరో మీడియా ఛానల్ ముసుగు వేసుకుని తెలంగాణపై విషం చిమ్మడం మొదలు పెట్టారు. అతనే రవిప్రకాష్. తెలంగాణపై విషపు రాతలు రాసి రాసి టీవీ9 నుంచి వెళ్లిపోయిన ఆయన.. ఇప్పుడు ఆర్‌టీవీ పేరుతో మరోసారి అదే పని మొదలుపెట్టారు.

తెలంగాణం, హైదరాబాద్ (మే 02) తెలంగాణపై ఒకప్పటి టీవీ9 రవిప్రకాష్, ప్రస్తుత ఆర్‌టీవీ రవిప్రకాష్ మరోసారి విషం చిమ్మడం మొదలుపెట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్రంపై మీడియా రూపంలో అనేక కుట్రలు చేశారు. ఇప్పుడు మరోసారి అదే పని మొదలుపెట్టారు. టీవీ9 నుంచి వెళ్లిపోయాక చాలాకాలం పాటు మీడియాకు దూరంగా ఉన్న ఆయన కొద్దిరోజుల క్రితం ఆర్టీవీ పేరుతో మరో దుకాణం తెరిచారు. ఆ తర్వాత కూడా ఆయన స్క్రీన్ పై కనిపించ లేదు. కానీ సడెన్ గా బుధవారం రోజు "తెలంగాణ గేమ్ ఛేంజర్" అంటూ ఓ సర్వే రిపోర్ట్‌తో లైవ్ లోకి వచ్చారు. తాను లోతుగా అధ్యయనం చేసి చెబుతున్నానని, వాస్తవాలే చెబుతానంటూ.. బీజేపీకి 8 సీట్లు, కాంగ్రెస్ కు 8 సీట్లు, ఎంఐఎంకు 1 సీటు వస్తాయని చెప్పారు. అయితే ఇది కేవలం ఈ సర్వేకు సంబంధించిన అంశం, రాజకీయ పార్టీల వ్యవహారం అయితే పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. కానీ ఇది తెలంగాణ అస్తిత్వానికి సంబంధించిన అంశం. తెలంగాణవాదానికి సంబంధించిన అంశం. తెలంగాణవాదమే లేదని ప్రచారం చేసేందుకు

మిగతా 2 లో >>>

మార్ఫింగ్ దొంగలు.. ఫేక్ కాంగ్రెస్..!

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంఛార్జ్ మన్నే సతీష్, విష్ణు, వంశీ, నవీన్, గీత అయినాల, ఆస్మా తస్లీమ్, శివ కీలకంగా ఉన్నారని తెలుస్తోంది. గీత అయినాల అనే యువతి ఖమ్మం జిల్లాకు చెందినామె. కాంగ్రెస్ సీనియర్ నేత రేణుకాచౌదరికి చాలా సన్నిహితురాలిగా చెబుతున్నారు. ఈమె గతంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై తన ఎక్స్ హ్యాండిల్ లో అనేక ఫేక్ వార్తలు, ఫొటోలు షేర్ చేసింది. అలాగే నవీన్ పెట్టెం అనే వ్యక్తి గతంలో నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరాడు. కొద్దిరోజుల క్రితమే కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరంతా కలిసి సోషల్ మీడియాలో తెలంగాణవాదులపై దాడి చేస్తున్నారు. పోస్టుల కింద నీచాతినీచంగా కామెంట్లు పెడుతున్నారు. ఫేక్ అకౌంట్లు క్రియేట్ చేసి వ్యక్తిగతంగా దూషించడం, పోస్టులతోనే మానసికంగా వేధించడం లాంటి పనులు చేస్తున్నారు. కొద్దిరోజుల క్రితం "న్యూస్ లైన్ తెలుగు", "తెలంగాణం" చీఫ్ ఎడిటర్ జర్నలిస్ట్ శంకర్ పై దాడి జరిగింది. అప్పుడు ఇదే ఫేక్ బ్యాచ్ "జర్నలిస్ట్ శంకర్ పై హత్యాయత్నం" అనే శీర్షికతో తెలంగాణం పత్రిక రాసిన వార్తను మార్ఫింగ్ చేసిన పేపర్ క్లిప్పింగులు, వీడియోలు షేర్ చేశారు. అలాగే కాంగ్రెస్ కు అనుబంధంగా పనిచేస్తున్న అనేక అకౌంట్లలోనూ అవే పోస్టులు, ఫొటోలు, వీడియోలు దర్శనమిచ్చాయి. వీటిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కానీ న్యూస్ లైన్ తెలుగు, తెలంగాణం టీం.. దాడికి సంబంధించిన పూర్తి సీసీ ఫుటేజీ బయట పెట్టి ఫేక్ ప్రచారాలను తిప్పికొట్టింది. ఇక ఇప్పుడు లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ఫేక్ ఫ్యాక్టరీ మళ్లీ యాక్టివేట్ అయినట్టుగా కనిపిస్తోంది. అందులో భాగంగానే ఏకంగా అమిత్ షాను టార్గెట్ చేసి అడ్డంగా బుక్కయ్యారు.

ఫేక్ బ్యాచ్ ను రక్షణ పనిలో పోలీసులు..!

ఫేక్ పోస్టులతో, వార్తలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు.. వారిని రక్షించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టినట్టుగా తెలుస్తోంది. ఢిల్లీ పోలీసులు కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంఛార్జ్ మన్నే సతీష్, విష్ణు, వంశీ, నవీన్, గీత, ఆస్మా తస్లీమ్, శివపై కేసు నమోదు చేశారు. వారిని అరెస్ట్ చేసే ప్రయత్నాల్లో ఉన్నట్టుగా తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఆధారాలు సేకరించే పనిలో వారు బిజీగా ఉన్నారు. ఏ క్షణమైనా వారిని ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేసే ఛాన్స్ ఉంది. అదే జరిగితే ఇష్యూ ఢిల్లీ చేరుతుంది. కాంగ్రెస్ పరువు గంగలో కలుస్తుంది. అందుకే ఈ ఏడుగురు కాంగ్రెస్ సోషల్ మీడియాకు చెందిన వ్యక్తులు ఢిల్లీ పోలీసులకు దొరకకుండా రాష్ట్ర పోలీసులు ముందుజాగ్రత్త చర్యలు చేపట్టినట్టుగా ప్రచారం జరుగుతోంది. అందులో భాగంగానే గురువారం ఉదయమే రాష్ట్ర పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని సేఫ్ ప్లేస్ లో పెట్టినట్టుగా తెలుస్తోంది.

బస్సు యాత్ర మళ్లీ షురూ!

మొదటిపేజీ తరువాయి

వీణవంకలో బస చేయాల్సింది. అయితే, ఎన్నికల సంఘం విధించిన గడువు ముగిసిన అనంతరం శుక్రవారం నుంచి కేసీఆర్ యథావిధిగా రోడ్‌షో నిర్వహించనున్నారు. పెద్దపల్లి జిల్లా రామగుండంలో బస్‌యాత్ర కొనసాగించి.. అదే రోజు రాత్రి రామగుండంలోనే బస చేయనున్నారు. శనివారం జగిత్యాల జిల్లాలో రోడ్ నిర్వహించి.. అక్కడే బస చేస్తారు.

బస్సు యాత్ర .. రోడ్డు షో డిటెయిల్స్:

మే 3న రామగుండంలో రోడ్ షో
మే 4న సాయంత్రం మంచిర్యాల రోడ్ షో
మే 5న జగిత్యాల రోడ్ షో
మే 6న నిజామాబాద్ రోడ్ షో
మే 7న కామారెడ్డి, మెదక్‌లలో రోడ్ షో
మే 8న నర్సాపూర్, పటాన్‌చెరులలో రోడ్ షో
మే 9న సాయంత్రం కరీంనగర్‌లో రోడ్ షో
మే 10న సిరిసిల్లలో రోడ్ షో.. సిద్దిపేటలో బహిరంగ సభ

రేవంత్ రెడ్డే ఫేక్..!

మొదటిపేజీ తరువాయి

ఖాతాలో పెట్టారన్నారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి గత ప్రభుత్వంలోనూ ఇలాంటి నోటీసులు ఇచ్చారంటూ ఓ ఫేక్ సర్క్యులర్ ను తన హ్యాండిల్ లో పెట్టాడని వివరించారు. ఇదీ గుర్తించిన ఓయూ విద్యార్థులు గతేడాది ఇచ్చిన ఒరిజినల్ సర్క్యులర్, రేవంత్ రెడ్డి పెట్టిన ఫేక్ నోటీసును సోషల్ మీడియాలో పోస్టులు చేశారని చెప్పారు. అన్ని ఆధారాలను మీడియాకు చూపించారు. యూనివర్సిటీ విద్యార్థుల వాట్సాప్ గ్రూపులో గతేడాది పోస్ట్ చేసిన లెటర్ ను చూపించారు. తాను చూపించిన ఆధారాలు తప్పని నిరూపిస్తే జైలుకు వెళ్లడానికైనా సిద్ధమని చెప్పారు. రేవంత్ రెడ్డి పోస్టు చేసిన సర్క్యులర్ తప్పని తేలితే జైలుకు వెళ్తారా అని సవాల్ చేశారు. రేవంత్ రెడ్డి అనే ఒక పనికి మాలిన నాయకుడు చిల్లరగా తన పర్సనల్ ఖాతాలో ఫేక్ నోటీసును పోస్ట్ చేస్తారా? అని అనుకున్నాం, కానీ ఆయన ప్రజలను తప్పుదోవ పట్టించారని, చీఫ్ వార్డెన్ స్టాంప్‌ను కూడా సీఎం మార్చేసిండని ఆరోపించారు.

ఫేక్ నోటీసులు సోషల్ మీడియాలో సీఎం రేవంత్ రెడ్డి పెడితే బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ క్రిశాంక్ ను అరెస్ట్ చేశారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పెట్టింది తప్పు అని ఆధారాలతో బయటపెడితే అరెస్ట్ చేస్తారా అంటూ నిలదీశారు. ఫోర్జరీ డాక్యుమెంట్ చేసిన రేవంత్ రెడ్డి జైల్లో ఉండాలా..? లేక రేవంత్ రెడ్డి పెట్టింది తప్పు అని బయటపెట్టిన క్రిశాంక్ జైల్లో ఉండాలా అంటూ ప్రశ్నించారు. క్రిశాంక్‌పై కక్ష కట్టి ఉద్దేశపూర్వకంగానే జైల్లో పెట్టిందని, ఈ అరెస్ట్‌ను ఖండిస్తున్నట్లు చెప్పారు. ఫోర్జరీ కేసులో వెంటనే రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ దగ్గర ఉన్న ఆధారాలన్నీ జడ్జి ముందు ప్రవేశ పెడతామన్నారు. వెంటనే క్రిశాంక్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని కేటీఆర్ అన్నారు.

బీజేపీ కనుసన్నల్లో ఈసీ..!

కేంద్ర ఎన్నికల సంఘం బీజేపీ కనుసన్నల్లో నడుస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. జాతులు, మతాల మధ్య చిచ్చుపెట్టేలా మాట్లాడుతున్నారని అన్నారు. ముస్లింలే ఎక్కువ మంది పిల్లలను కంటారని మోడీ ఇష్టారీతిగా వ్యాఖ్యలు చేశారని, ఈ వ్యాఖ్యలపై దాదాపు 20వేల మంది ఫిర్యాదులు చేసినా కనీసం మోడీకి నోటీసులు కూడా ఇవ్వలేదన్నారు. అమిత్ షా దేవుడి ఫోటో పెట్టుకొని ప్రచారం చేస్తే ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. బీజేపీ అధికారిక ట్విట్టర్ హ్యాండిల్‌లో రాముడి ఫోటో పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని అయినా ఎన్నికల కమీషన్ ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ను రేవంత్ రెడ్డి చాలా అసభ్యకరంగా మాట్లాడారని, కేసీఆర్ తల నరుకుతాం, పేగులు మెడలో వేసుకుంటాం, లాగులో తొండలు వేస్తాం అంటూ బూతులు మాట్లాడినా ఈసీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి మీద 8, కాంగ్రెస్ పార్టీ మీద మొత్తం కలిపి 27 ఫిర్యాదులు చేసినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. రేవంత్ రెడ్డి బూతులు ఈసీకి సుభాషితాల్లా వినిపిస్తున్నాయా అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈసీ నిజంగా స్వయం ప్రతిపత్తి సంస్థ అయితే మోడీ, నడ్డా, రేవంత్ రెడ్డిలకు నోటీసులు ఇవ్వటానికి ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. కేసీఆర్‌పై ఫిర్యాదు వస్తే మాత్రం ఆగమేఘాల మీద చర్యలు తీసుకున్నారని, రాజ్యాంగం ఇచ్చిన స్వయంప్రతిపత్తిని అపహాస్యం చేసేలా ఈసీ వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ చేపట్టిన రోడ్ షోకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, బీఆర్ఎస్ పార్టీ 8 నుంచి 12 స్థానాల్లో గెలవబోతుందన్న సర్వేలకు భయపడి, తట్టుకోలేక బడేభాయ్, చోటే భాయ్ కలిసి ఇలా చేశారని ఆరోపించారు. కేసీఆర్ గొంతును 48గంటలు మాత్రమే నొక్కారని, కానీ రాష్ట్రంలోని ప్రతి ఊరిలో వందలాది మంది కేసీఆర్ గొంతుల్లా వినిపించాయని కేటీఆర్ అన్నారు.

కాంగ్రెస్‌లో కుమ్ములాటలు

కలవని చేతులు.. అభ్యర్థులకు పాట్లు
వరుస ఘటనలతో అభ్యర్థుల్లో గుబులు
ఖమ్మంలో మంత్రి పొంగులేటి ముందే బాహాబాహీ
వరంగల్‌లో కావ్యను పట్టించుకోని లోకల్ కాంగ్రెస్
నియోజకవర్గాల్లోనూ నేతల కొట్లాటలు
నిత్య ఘర్షణలతో అయోమయంలో క్యాడర్

అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువని చెప్పకునే కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు అది కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. లోక్ సభ ఎన్నికల వేళ.. పార్టీలో కుమ్ములాటలు పీక్స్ కు చేరాయి. ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో అయితే పరిస్థితి మరీ దారుణంగా ఉంది. అభ్యర్థులు ఎక్కడికి వెళ్లినా అక్కడా తన్నులాటలే నడుస్తున్నాయి. కొత్త, పాత లీడర్ల మధ్య కొట్లాటలతో మంత్రులు తలపట్టుకుంటున్నారు. తమ ముందే ఇలా తన్నుకుంటే ఓట్లు ఎలా వేస్తారని పరేషాన్ అవుతున్నారు.

తెలంగాణం, పొలిటికల్ డెస్క్(మే 02): ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్‌లో వర్గ పోరు భగ్గుమన్నది. కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డికి మద్దతుగా దమ్మాయిగూడెం గ్రామంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌లో సుబ్లేడ్ గ్రామానికి చెందిన రామసహాయం నరేష్ రెడ్డి ప్రసంగించవద్దని బీరోలు గ్రామానికి చెందిన విక్రమ్ రెడ్డి అనుచరులు అడ్డుపడ్డారు. నేరుగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందే నిరసనకు దిగారు. నరేష్ రెడ్డి ప్రసంగిస్తే మండలంలో ఓట్లు పడవని, అతన్ని దూరం పెట్టాలని చెప్పడంతో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. దీంతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎదుటే నరేశ్ రెడ్డి అసభ్య పదజాలంతో దూషించడంతో తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. మంత్రి హెచ్చరిస్తున్న వినకుండా వివాదం సద్దుమణగలేదు. ఈ నేపథ్యంలో నరేష్ రెడ్డిని మంత్రి శ్రీనివాస్ రెడ్డి మందలించడారు. ఈ ఘటన మండలంలో తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రచారానికి ఆటంకం కలిగించిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు స్టేషన్ తరలించారు. వరంగల్ తూర్పు, వర్ధన్నపేటలో పదవుల కోసం కాంగ్రెస్ నాయకులు కొట్టుకున్నారు. వరంగల్ తూర్పులో కడియం కావ్య ఎన్నికల ప్రచారంలో మంత్రి కొండా సురేఖ ముందే కాంగ్రెస్ నాయకులు గొడవపడ్డారు. మంత్రి కొండా సురేఖ ఎన్నికల కోసం ప్రతి డివిజన్‌కు 10 మంది పేర్లు ఇవ్వాలని కోరగా కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి పదవులు ఇవ్వొద్దని పాత కాంగ్రెస్ నాయకులు గొడవకు దిగారు. దీంతో రెండు వర్గాలుగా విడిపోయి కాంగ్రెస్ నాయకులు గొడవపడ్డారు. మరోవైపు వర్ధన్నపేటలో కడియం శ్రీహరి, కడియం కావ్య, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముందే పార్టీ కోసం పనిచేసిన వారికి కాకుండా కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి పదవులు ఇవ్వడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాత నాయకులు, కొత్త నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి కొట్టుకున్నారు. ఇలా పాత నాయకులను పట్టించుకోకపోతే కడియం కావ్య ఓడిపోవడం ఖాయమని తెగేసి చెప్పారు.

ఈ సారి కొమురెల్లి మల్లన్న వంతు

మొదటిపేజీ తరువాయి

ప్రాతినిధ్యం వహించిన మెదక్ నుంచి ఒక బలహీన వర్గాల అభ్యర్థిని నిలిపామని అన్నారు. 1980లో ఇందిరాగాంధీని ఇక్కడి నుంచి ప్రధానిని చేసిన చరిత్ర ఇక్కడి ప్రజలకు ఉందన్నారు. ఇక్కడికి వచ్చిన ఒక్కో కార్యకర్త వంద మందితో సమానమన్న ఆయన.. సోనియా ఇచ్చిన అభివృద్ధి పనులు మోడీ కాలగర్భంలో కలిపి గాడిద గుడ్డు నిచ్చారని విమర్శించారు. "నీలం మధును గెలిపించండి. ముదిరాజ్ బిడ్డకు మంత్రి పదవి ఇచ్చే బాధ్యత నాది. కాంగ్రెస్ చేసిన సామాజిక న్యాయం ఇతర పార్టీల్లో ఉందా. అద్దంకి దయాకర్, రేవంత్ రెడ్డి వేర్వేరు కాదు మేమిద్దరం ఒక్కటే. నేను 15 ఆగస్టు లోపల రుణమాఫీ చేస్తా. కొమురెల్లి మల్లన్న సాక్షిగా చెబుతున్న.. రెండు లక్షల రుణమాఫీ చేస్తా. నేను మళ్లీ సిద్దిపేటకు వస్తా, కొత్త ఎమ్మెల్యేను గెలిపిస్తా. 15 ఆగస్టు నాడు లక్ష మందితో ఇక్కడే బహిరంగ సభ పెడతా.. ఐదు హామీలు అమలు చేశాం.. 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం. ఇన్ని మంచి పనులు మోదీ, కేసీఆర్‌కు కనిపించట్లేదా..? బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఇస్తాడనుకున్న, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ అడిగాం మోదీ రాష్ట్రానికి ఏం ఇచ్చిండు.. గాడిద గుడ్డు" అని రేవంత్‌రెడ్డి విమర్శించారు.

అభివృద్ధి కావాలా.. విధ్వంసం కావాలా?

మొదటిపేజీ తరువాయి

బీజేపీలకు ఓట్లు వేసి ప్రజలు మోసపోవద్దని అన్నారు. తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి, పోరండ్ల, తిమ్మాపూర్ గ్రామాలలో బీఆర్ఎస్ నాయకుల సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఓటేస్తే కొట్లాడి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తామని, కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లేస్తే విధ్వంసం చేస్తారని అన్నారు. ప్రజలకు అభివృద్ధి కావాలో, విధ్వంసం కావాలో తేల్చుకోవాలని అన్నారు. పదేళ్ళ పాలనలో బీజేపీ చేసిన అభివృద్ధి చెప్పుకోలేకనే దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. కరీంనగర్ ఎంపీగా గెలిచిన బండి సంజయ్ ఐదేళ్లలో బుడ్డ పైసా అభివృద్ధి చేయలేదని అన్నారు. మతరాజకీయాలు చేస్తూ బండి సంజయ్ రాజకీయ పబ్బం గడుపుతున్నారని అన్నారు.

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను మోసం చేసిందని 2లక్షల రైతురుణమాఫీ, కళ్యాణలక్ష్మీ లక్షతో పాటు తులం బంగారం, మహిళలకు రూ. 2500, ఉచిత సిలిండర్, రైతు భరోసా రూ.15000, రైతు కూలీలకు రూ.12000, పెన్షన్ రూ. 4000, వంటి హామీలు ఇచ్చి మోసం చేశారన్నారు. యాసంగి పంటకు రూ. 500ల భోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు ప్రభుత్వం నోరుమెదపడం లేదని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టడం ఖాయమని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి నన్ను ఎంపీగా గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేష్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉల్లెంగుల ఏకానందం, స్వామిరెడ్డి, తిరుపతి రెడ్డి, పొన్నం అనీల్, ఎలుక ఆంజనేయులు, జాప శ్రీనివాస్ రెడ్డి, పుప్పాల కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

పైసల కోసం విషపు కూతలు..!

మొదటిపేజీ తరువాయి

చేపట్టిన ఓ ప్రణాళికాబద్ధమైన కార్యాచరణలో ఇది ఒక భాగం. ఎందుకంటే రవిప్రకాష్ అనే వ్యక్తి మీడియాలో ఎంత పెద్ద స్థానంలో ఉన్నా సరే.. తెలంగాణకు మాత్రం బద్ధ వ్యతిరేకి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు తాను సీఈవోగా ఉన్న టీవీ9 స్టూడియోలో కూర్చుని తన అక్కసు మొత్తం వెళ్లగక్కారు. రాష్ట్ర ఏర్పాటుతో యుగాంతం అయినట్టుగా మాట్లాడారు. ఆయన కుట్రబుద్ధి అక్కడితో ఆగలేదు. తెలంగాణలో మొదటి అసెంబ్లీ సమావేశాలు జరిగాయి. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ప్రమాణం స్వీకారం చేశారు. దానిపైనా ఆనాడు టీవీ9లో ఉండి వెకిలిరాతలు రాయించారు. "కల్లు తాగిన కోతులు టూరింగ్ టాకీసులో సినిమాకు వెళ్లినట్టుగా ఉందంటూ" వార్తలు చెప్పించారు. ఎమ్మెల్యేలు లాప్ టాప్ లు, టాబ్ లు ఇవ్వాలని సర్కారు నిర్ణయం తీసుకుంటే.. "ఎమ్మెల్యేలు వాటిని ఎక్కడ పెట్టుకుంటారు" అంటూ మహిళా ఎమ్మెల్యేలను సైతం కించపరిచేలా నీచాతీనీచంగా వార్తలు రాశారు. ఇలాంటి చిల్లర రాతలపై ఆనాటి అసెంబ్లీ స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. టీవీ9 ఛానల్ కొద్దిరోజుల పాటు నిషేధం విధించారు. తప్పుడు రాతలు రాసింది మరిచిపోయి.. మీడియా గొంతు నొక్కుతున్నారంటూ నోరు నెత్తిలో పెట్టుకుని ఆనాటి పాలకులపై దుష్ప్రచారం చేశారు. ఆ తర్వాత అక్రమంగా ఓ ఛానల్ పెట్టి.. దాన్ని కూడా తెలంగాణపైకి ఉసిగొల్పిన చరిత్ర రవిప్రకాష్ ది. కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన రహస్య సమావేశాల్లో పాల్గొన్న మీడియా వ్యక్తుల్లో ఈయన కూడా ఉన్నారు. చంద్రబాబుతో మంచి ఫ్రెండ్ షిప్ ఉన్న ఈయన.. అక్కడి నుంచి రేవంత్ రెడ్డితో స్నేహం పెంచుకున్నారు. ఆ తర్వాత వీరిద్దరి మధ్య స్నేహం కుదిరింది. టీవీ9లో సంతకాలు ఫోర్జరీ చేసి జైలుకు వెళితే.. రేవంత్ రెడ్డి స్వయంగా వెళ్లి ఆయనతో ములాఖాత్ అయ్యారు. తెలంగాణ అంటే గిట్టనివాళ్లు, తెలంగాణపై ప్రేమ లేనివాళ్లు ఎలా ఒక్కటవుతున్నారనేదానికి ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఇలాంటివి అనేక సంఘటనలు ఉన్నాయి.

ముందునుంచీ తప్పడు పనులే..!

మీడియా ముసుగులో ప్రజల వ్యక్తిగత వ్యవహారాల్లోకి తొంగిచూసే సంప్రదాయాన్ని రాష్ట్రానికి పరిచయం చేసిందే రవిప్రకాష్. చిరంజీవి చిన్నకూతురు శ్రీజ ప్రేమ వ్యవహారం విషయంలో ఆనాడు టీవీ 9 లో రవిప్రకాష్ నడిపించిన రచ్చ అంతా ఇంతా కాదు. ఒక రంగంలో ఉన్నతస్థానంలో ఉన్న వ్యక్తిని మీడియా ఎలా బజారుకు ఈడ్చేస్తుంది అనేదాన్ని స్వయంగా చేసి చూపించారు. ఇలా అనేక మంది సెలబ్రిటీలు, సాధారణ వ్యక్తుల వ్యక్తిగత జీవితాలను తన టీఆర్పీ రేటింగ్ కోసం వాడుకున్న వ్యక్తి రవిప్రకాష్. అంతేకాదు ఏకంగా తోటి జర్నలిస్టుతోనే కాళ్లు మొక్కించుకున్నారు. ఇది అతని జర్నలిజం విలువలకు నిదర్శనం. తాను పనిచేస్తున్న సంస్థలోనే సంతకాలను ఫోర్జరీ చేసిన ఘనుడు. టీవీ 9లో పనిచేస్తూ అక్కడి నిధులను మళ్లించి మోజో టీవీ ఛానల్ ను ప్రారంభించారనే ఆరోపణలు కూడా వచ్చాయి.

సర్వే రిపోర్ట్ బాగోతం.?

రవి ప్రకాష్‌కు టీవీ 9 తో ఏనాడో బంధం తెగిపోయింది. కొంతమందిని పోగేసి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పై దుమ్మెత్తిపోసేందుకు పెట్టిన మోజో టీవీ.. కేసుల కారణంగా మూతపడింది. దీంతో కొత్తగా RTV పేరుతో ఓ యూట్యూబ్ ఛానల్ ప్రారంభించారు. తన పాత బలగాన్ని, అనుచరగణాన్ని పోగేసి ఛానల్ మొదలుపెట్టారు. రాయుడు అనే ఓ వ్యక్తి పెట్టుబడులు కూడా ఇందులో ఉన్నట్టు తెలుస్తోంది. అతనికి చెందిన కొన్ని యూట్యూబ్ ఛానళ్లను కూడా కొనేసి వ్యవస్థను నడిపిస్తున్నారు. భారీ భారీ జీతాలు ఇచ్చి ఉద్యోగులను తీసుకున్నారు. కానీ ఛానల్ పై వస్తున్న ఆదాయం మాత్రం తక్కువగా ఉంది. ఇదే సమయంలో కొద్దిరోజుల క్రితం ఆర్ టీవీ పెట్టుబడి పెట్టిన రాయుడు అనే వ్యక్తి తప్పుకున్నారని తెలుస్తోంది. ఆదాయం కంటే ఖర్చు పెరిగిపోయింది. పెట్టుబడులు పెట్టిన వాళ్లు కూడా వెళ్లిపోయారు. జేబులోంచి డబ్బులు తీసి పెట్టే ఉద్దేశం లేదు. మరి వ్యవస్థను ఎలా ముందుకు నడపాలి..? అని రవిప్రకాష్ ఆలోచన చేసినట్టుగా తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీకి ఆయన చేసిన డ్యామేజీకి వాళ్లు దగ్గరకు రానిచ్చే పరిస్థితి లేదు. దీంతో తన పాత మిత్రుడు రేవంత్ రెడ్డితో, మరోవైపు బీజేపీతో స్నేహం కోసం ప్రయత్నాలు చేస్తున్నట్టుగా తెలుస్తోంది. ఇందులో భాగంగానే బుధవారం రోజు తెలంగాణ గేమ్ ఛేంజర్ పేరుతో డ్రామాలు మొదలుపెట్టినట్టుగా పొలిటికల్ సర్కిల్స్ లో మాట్లాడుకుంటున్నారు. తెలంగాణవాదం అనేదే లేదు అనే భావనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ వ్యవహారం నడిపించినట్టుగా తెలుస్తోంది. ఒక్కగూటి పక్షులైన చంద్రబాబు, రేవంత్ రెడ్డి, ఏబీఎన్ రాధాకృష్ణ, రవిప్రకాష్ కలిసి మరోసారి తెలంగాణపై కుట్రలు చేస్తున్నట్టుగానే కనిపిస్తోంది.

వ్యూయర్ షిప్ తప్పడు లెక్కలు..!

తెలంగాణ గేమ్ ఛేంజర్ పేరుతో స్క్రీన్ మీదకు వచ్చిన రవిప్రకాష్.. తన షో వ్యూస్ ను సైతం మానిప్యులేట్ చేయించారనే విమర్శలు వస్తున్నాయి. వ్యూయర్ షిప్ బాట్స్ ని వాడి ఎక్కువమంది తమ షో చూసినట్టుగా లెక్కలు చూపించుకున్నారనే ప్రచారం జరుగుతోంది. ఆర్ టీవీలో ఎన్నడూ లేనంతగా రవి ప్రకాష్ షో ను లక్షా 15వేల మంది లైవ్ లో చూశారు. కానీ ఆ వీడియో లైవ్ స్ట్రీమింగ్ ఆపేసిన 20 గంటల తర్వాత ఈ వీడియోకు వచ్చిన వ్యూస్ కేవలం 66 వేలు మాత్రమే. గురువారం సాయంత్రానికి అది 68 వేలకు కాస్త అటూ ఇటుగా ఉంది. అంటే లక్షకు పైగా లైవ్ లో చూసినప్పుడు వీడియో వ్యూయర్ షిప్ ఎందుకు అంత తక్కువగా ఎందుకు ఉందనేది అసలు ప్రశ్న. అయితే.. తన ఛానల్ కు, తన బ్రాండ్ ఇమేజ్ కు ఢోకా లేదని కాంగ్రెస్, బీజేపీలకు చూయించుకునేందుకే ఇలా చేశారనే చర్చ మీడియా వర్గాల్లో జరుగుతోంది. లైవ్ లో అంత మంది చూస్తున్నారని చెప్పుకుని రెండు పార్టీల నుంచి ఫండ్స్ తెచ్చుకుని తెలంగాణపై విషం చిమ్మేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్టుగా ప్రచారం జరుగుతోంది. అందుకే రెండు పార్టీలకు ఎంపీ సీట్లు కూడా సమానంగా వస్తాయని చెప్పారని తెలుస్తోంది

అక్కడ... ఇక్కడ

అమేథి లోక్‌సభ బరిలోనూ రాహుల్
ఇప్పటికే వయనాడ్ నుంచి పోటీ
ఓటమి భయంతోనే రెండో చోట..?

తెలంగాణం, ఢిల్లీ (మే 2): కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయనున్నట్లు కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. ఇప్పటి వరకు ఈ స్థానం నుంచి ప్రియాంకగాంధీ భర్త రాబర్ట్ వాద్రా పోటీ చేస్తారని ఊహాగానాలు వచ్చాయి. కానీ అనూహ్యంగా రాహుల్ గాంధీ పేరును మళ్లీ తెర మీదకు తీసుకొచ్చారు. ఇప్పటి వరకు ఈ స్థానంలో పోటీ చేసే అభ్యర్థిపై సస్పెన్షన్ పెట్టి రాహుల్ పేరును ప్రకటించింది. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల సమయంలోనూ ఇక్కడి నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీ చేతిలో 55వేలకు పైగా ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2019లోనూ రాహుల్ గాంధీ అమేథితో పాటు అటూ కేరళలోని వయనాడ్ నుంచి పోటీ చేశారు. అమేథి నుంచి ఓడిన రాహుల్ గాంధీ వయనాడ్ నుంచి భారీ మెజార్టీతో గెలిపొందారు. ఈ సారి వయనాడ్ నుంచి మాత్రమే పోటీ చేస్తానని, ఇక్కడే ఉంటానని ప్రకటించాడు. ఇప్పుడు అక్కడ ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు అమేథీ నుంచి కూడా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. నిన్నటి వరకు అమేథీ అభ్యర్థిని ప్రకటించకుండా పార్టీ అధిష్టానం సస్పెన్షన్ లో పెట్టింది రాహుల్ కోసమే అనే చర్చ ఇప్పుడు జరుగుతోంది. ఇండియా కూటమిలో భాగమైన సీపీఐ కేరళలో మాత్రం ఒంటరిగా పోటీ చేస్తోంది. దీంతో రాహుల్ గాంధీపైనే కూటమి నేతలు పోటీ చేస్తున్నారు.

తెలంగాణకు స్పెషల్ మేనిఫెస్టో

తెలంగాణం, హైదరాబాద్ (మే 2):

లోక్‌సభ ఎన్నికల్ నేపథ్యంలో మరో కొత్త మేనిఫెస్టోను రిలీజ్ చేయనుంది కాంగ్రెస్ పార్టీ. తెలంగాణకు ప్రత్యేక మేనిఫెస్టో పెట్టనుంది. దీన్ని శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి 'తెలంగాణ మేనిఫెస్టో'ను విడుదల చేయనున్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణకు ఏం చేస్తామో చెప్పే అంశాలను ఈ మేనిఫెస్టోలో పెట్టినట్లు తెలుస్తోంది. ముఖ్యమంగా ఈ హామీల్లో తెలంగాణ ఏర్పడిన తర్వాత మిగిలిన విభజన హామీలు, ప్రత్యేక కారిడార్లుకు సంబంధించి మేనిఫెస్టోలో పెడుతున్నట్లు తెలుస్తోంది.

రేవంత్ ఇచ్చింది గాడిద గుడ్డే..!

రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు మండిపాటు
గుమ్మడిదల రోడ్ షోలో పాల్గొన్న మాజీ మంత్రి

తెలంగాణం, గుమ్మడిదల(మే 02): 100 రోజుల్లో హామీలు అమలు చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి మాట మార్చాడన్నారు సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు. మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామ రెడ్డికి మద్దతుగా గుమ్మడిదలలో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడారు. రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ, తులం బంగారం ఇలా చెప్పినవన్నీ నీటి మూటలే అయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు గాడిద గుడ్డే ఇచ్చిందని రేవంత్ రెడ్డి అంటున్నారని, వాళ్లు గాడిద గుడ్డే ఇచ్చారని 10 ఏళ్ల నుంచి తాము మొత్తుకుంటున్నామన్నారు. బీజేపీ ఇచ్చిన మొండిచేయి గురించి నువ్వు కొత్తగా చెప్పేదేముందన్నారు. "నాలుగు నెలల పాలనలో నువ్వు తెలంగాణకు ఇచ్చిందేముంది గాడిద గుడ్డు తప్ప. అన్ని వర్గాల ప్రజలను అధికారం కోసం మోసం చేశావు. బీజేపీ అభ్యర్థి రఘునందన్ ఉప ఎన్నికలో అడ్డగోలుగా హామీ ఇచ్చి ప్రజల్ని మోసం చేశాడు. అందుకే గత ఎన్నికల్లో దుబ్బాక ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారు. దుబ్బాకలో చెల్లని రూపాయి మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో చెల్లుతుందా. కాంగ్రెస్ అభ్యర్థికి నిలకడ లేదు.. బీజేపీ అభ్యర్థి మాటమీద నిలబడడు. కానీ వెంకటరామరెడ్డి మాజీ కలెక్టర్.. చదువుకున్న వ్యక్తి. విద్యార్థుల కోసం ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తానంటున్నాడు. వెంకటరామి రెడ్డిని గెలిపించేందుకు అందరం కలిసి కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. గర్వంతో ఉన్న రేవంత్ రెడ్డికి ప్రజలు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతారు" అన్నారు హరీశ్ రావు.

ఇంద్రకరణ్ రెడ్డిది తప్పుడు నిర్ణయం

మంత్రిగా రెండు సార్లు అవకాశం
ప్రజలే బుద్ధి చెప్పాలన్న బాల్క సుమన్

తెలంగాణం, హైదరాబాద్(మే 02): మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లు మంత్రి పదవి అనుభవించి.. ఇప్పుడు కష్టకాలం రాగానే పార్టీని వదిలేసి వెళ్లిపోయారని మండిపడ్డారు. ఇంతకన్నా నీతిమాలిన, సిగ్గుమాలిన చర్య మరొకటి ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ అధిష్టానం ఆయనకు రెండు సార్లు మంత్రిగా అవకాశం ఇచ్చిందని గుర్తుచేశారు. ఉద్యమకాలంలో ఉన్న నాయకులకు కూడా మంత్రి పదవిలో ఉండే అవకాశం రాలేదని.. కానీ ఇంద్రకరణ్ రెడ్డికి మంత్రిగా అవకాశం కల్పించారని అన్నారు. ఆయన లాంటి వాళ్లను పార్టీలో చేర్చుకుంటే ఉన్న నాయకులంతా మలినమై పోతారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇంద్రకరణ్ రెడ్డి తప్పుడు నిర్ణయం తీసుకున్నారని బాల్క సుమన్ అన్నారు. ఆయనకు ప్రజలే ఓటుతో బుద్ధి చెప్పాలని సూచించారు.

జూన్ 2 తర్వాత.. హైదరాబాద్ కేంద్ర పాలిత ప్రాంతం

మరోసారి హెచ్చరించిన కేటీఆర్
అడ్డుకోవాలంటే పార్లమెంట్‌లో కేసీఆర్ దళం ఉండాలె
మూడు సార్లు కరెంట్ పోయింది!
మా కష్టాలు ఎవరికి చెప్పుకోవాలి
మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్‌తో పోటీ లేదు
బీజేపీతోనే మనకు పోటీ
ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి డమ్మీ
రోడ్ షోలో కేటీఆర్ విమర్శలు

తెలంగాణం, మల్కాజిగిరి(మే 02): జూన్ 2 తర్వాత హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేయాలని కేంద్రం భావిస్తోందని మరోసారి ఉద్ఘాటించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. హైదరాబాద్‌ను కుక్కలు చింపిన విస్తరి చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం ప్రయత్నాన్ని అడ్డుకోవాలంటే కేసీఆర్ దళం పార్లమెంట్ లో ఉండాలన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని మూసాపేట్‌లో జరిగిన రోడ్ షోలో పాల్గొని ప్రసంగించిన కేటీఆర్.. కృష్ణారెడ్డి ఎట్ల ఆశీర్వదించారో... అట్లనే రాగిడి లక్ష్మారెడ్డిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. సిగ్గులేకుండా రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నాడని విమర్శించారు. 6 గ్యారంటీల్లో 5 గ్యారంటీలు ఇస్తున్నట్లు చెప్పుకుంటున్నాడన్నారు. రూ. 2500 వచ్చాయా? 4 వేలు వస్తున్నాయా? స్కూటీలు వచ్చాయా? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో కేసీఆర్ సీఎం ఉన్నప్పుడు కరెంట్ సమస్య లేదని, ఇప్పుడు కరెంట్ సమస్య మొదలైందన్నారు. తమ ఇంట్లో కూడా మూడుసార్లు కరెంట్ పోయిందన్నారు. ఎవ్వరికీ చెప్పుకోవాలన్నారు. స్పందించే గుణం లేని ప్రభుత్వం రేవంత్ రెడ్డిదన్నారు. హైదరాబాద్‌లో గతంలో మంచి నీళ్ల కొరత లేకుండేని, ఇప్పుడు మళ్లీ నీళ్ల కొరత మొదలైందన్నారు. హైదరాబాద్‌లో 2 వేలు కడితే ట్యాంకర్ పంపిస్తానిని రేవంత్ రెడ్డి సిగ్గులేకుండా చెబుతున్నాడని విమర్శించారు.

"కొత్త పరిశ్రమలు వచ్చుడు కాదు. మనం తెచ్చిన కంపెనీలు కూడా వెళ్లిపోతున్నాయి. ఈ రేవంత్ రెడ్డి ఏం లంచం అడిగిండో ఆ కంపెనీల వాళ్లు తట్టబుట్ట సర్దుకొని వెళ్లిపోతున్నారు. ఈ ముఖ్యమంత్రి లంక బిందెలు ఉన్నాయనుకొని వచ్చినా అంటాడు. లంక బిందెల కోసం దొంగలు కదా వెతికేది? అధికారంలోకి రాకముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెల్వదా? నాలుగు నెలల్లో రేవంత్ వి చిల్లర, ఉద్దెర పనులే. ఇప్పటి వరకు రూపాయి ఇచ్చి పేదలను ఆదుకునే ఒక్క పథకం ఇచ్చిందా?

పేగులు మెడలో వేసుకుంట, పండబెట్టి తొక్కుతా అనే మాటలే తప్ప. పెట్టుబడులు తెచ్చే మాటలు మాట్లాడిండా? పదేళ్లు హైదరాబాద్ లో అన్ని వర్గాలను కడుపులో పెట్టుకొని చూసుకున్నది కేసీఆర్. రంజాన్ తోఫా వచ్చిందా? క్రిస్ మస్ కానుక వచ్చిందా? రేపు బతుకమ్మ చీరలు కూడా రావు. రేవంత్ రెడ్డి కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తా అంటున్నాడు. కేసీఆర్ హైదరాబాద్ ను అభివృద్ధిని చేస్తే...కేసీఆర్ చేసిన అభివృద్ధి నాశనం చేసేందుకు కంకణం కట్టుకున్నాడు రేవంత్ రెడ్డి. మల్కాజ్‌గిరిలో మనకు కాంగ్రెస్‌తో పోటీయే లేదు. ఇక్కడి కాంగ్రెస్ అభ్యర్థి డమ్మీ అభ్యర్థి. మనకు బీజేపీతోనే ఇక్కడ పోటీ. 2014లో మోడీ ఎన్ని హామీలిచ్చిండో గుర్తు చేసుకోవాలె. రైతుల ఆదాయం డబుల్, రూ. 15 లక్షలు, బుల్లెట్ రైళ్లు, ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ అన్నాడు. ఒక్కటైనా చేసిండా? మతం చిచ్చు పెట్టి నాలుగు ఓట్లు దండుకోవటమే మోడీ పని. మూసీకి వరదలు వచ్చినా, మెట్రోకు గానీ మనకు నయా పైసా ఇవ్వలేదు. మల్కాజ్ గిరిలో ఉప్పల్ లో ఫ్లై ఓవర్ ఆగిపోయింది. కంటోన్మెంట్ లో భూములు ఇవ్వరు. మెట్రోకు నయా పైసా ఇవ్వరు. అక్కరకు రాని చుట్టం బీజేపీ. అలాంటి బీజేపీకి ఓటు వేయటం అవసరమా? మోడీ, రేవంత్ రెడ్డి ఇద్దరు ప్రజలను మోసం చేశారు. మనం కట్టలేదా యాదగిరి గుట్ట. కానీ మన మతం పేరుతో రాజకీయాలు చేశామా? హైదరాబాద్ లో మీరు మాకు 16 సీట్లు ఇచ్చారు. మీ అందరికీ తలవంచి పాదాభివందనం. మీరు మా మీద పెట్టిన నమ్మకాన్ని ఏం చేసిన మీ రుణాన్ని తీర్చుకోలేం. కేసీఆర్ గారు సీఎం గా లేరన్న బాధ మీకు ఉందా లేదా? మళ్లీ కేసీఆర్ గారు ఈ రాష్ట్ర రాజకీయాలను శాసించే పరిస్థితి రావాలా? ఐతే 1012 సీట్లు మాకు ఇవ్వండి. ఆరు నెలల్లో రాష్ట్ర రాజకీయాల్లో కేసీఆర్ గారు కీలకంగా మారుతారు. కాంగ్రెస్ మాటలు నమ్మకుండా మీరు భారీ మెజార్టీతో బీఆర్ఎస్ ను గెలిపించారు. గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం కాంగ్రెస్ చెప్పిన హామీలను నమ్మి మోసపోయారు" అని కేటీఆర్ అన్నారు.

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు

తెలంగాణం, జమ్మికుంట (మే 2):

హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారంటూ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఏప్రిల్ 30న ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలను రెచ్చగొట్టేలా పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడారని కాంగ్రెస్ నేత సదయ్య జమ్మికుంట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేశారు.

ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు నోటిఫికేషన్

మొదలైన నామినేషన్ల ప్రక్రియ

తెలంగాణం, హైదరాబాద్ (మే 2): గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ ఎన్నికల సంఘం విడుదల చేసింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి గెలిపొందారు. దీంతో ఆయన తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సంబంధించి షెడ్యూల్ ప్రకటించింది. దీనిలో భాగంగా గురువారం నామినేషన్ల స్వీకరణకు నోటిఫికేషన్ జారీ చేసింది ఎన్నికల సంఘం. దీంతో నామినేషన్ల ప్రక్రియ మొదలైంది.

ఈ నెల 9వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు ఎన్నికల సంఘం అధికారులు. మే 10న నామినేషన్ల పరిశీలన, మే 13వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీగా నిర్ణయించారు. ఈ నెల 27న పోలింగ్ నిర్వహించనున్నారు. అనంతరం జూన్ 5న ఓట్లు లెక్కించి ఫలితాలు విడుదల చేయనుంది. ఈ ఎమ్మెల్సీ పరిధిలో 4లక్షల 61వేల 806 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఈ ఉప ఎన్నికకు ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా నల్లగొండ జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా ములుగు జిల్లా కలెక్టర్ వ్యవహరించనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు నల్లగొండ జిల్లా కలెక్టరేట్ లో అందించాలని తెలిపింది.

రూ.2000వేల కోట్లు.. 4 కంటైనర్లలో తరలింపు

ఏపీలో పట్టుబడిన నగదు

తెలంగాణం, ఏపీ (మే 2): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీగా నగదు పట్టుబడింది. 4 లారీ కంటైనర్ల నిండా తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. లోక్‌సభ ఎన్నికల తనిఖీల్లో భాగంగా గురువారం అనంతపురం జిల్లాలో పోలీసులు వాహనాల తనిఖీలు జరిపారు. అనంతపురం జిల్లా పామిడి దగ్గర 44వ జాతీయ రహదారిపై పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానం వచ్చి కంటైనర్లు ఆపారు. అయితే ఆ కంటైనర్లపై పోలీస్ అని స్టిక్కర్ ఉందని గుర్తించారు. దీంతో వాటిని ఆపి వాహనాన్ని తనిఖీ చేశారు. దీంతో పోలీసులు కళ్లు చెదిరేలా కంటైనర్లలో డబ్బు కనిపించింది. రెండు వాహనాలు ఆపితే రెండింటిలోనూ డబ్బులు కట్టకట్టలా ఉన్నాయి. ఒక్కో కంటైనర్లలో రూ.500 కోట్ల చొప్పున మొత్తం నాలుగు కంటైనర్లలో రూ.2వేల కోట్లు తరలిస్తున్నట్లు గుర్తించారు. కంటైనర్లలో మొత్తం రూ.500 నోట్ల కట్టలే ఉన్నట్లుగా అధికారులు తెలిపారు.

భారీగా నగదు పట్టుబడటంతో ఉన్నతాధికారులతో పోలీసులు సమాచారం అందజేశారు. పట్టుబడిన నగదు కొచ్చి నుంచి హైదరాబాద్ లోని ఆర్‌బీఐ కార్యాలయానికి 4 ప్రైవేట్ బ్యాంకులు డిపాజిట్ చేసేందుకు తీసుకెళ్తున్నట్లు సిబ్బంది పోలీసులకు తెలిపారు. ఆర్బీఐ వద్ద డిపాజిట్ చేసేందుకు ఈ డబ్బుని తీసుకెళ్తున్నట్లు పోలీసులకు సిబ్బంది వివరించారు. ఆ తర్వాత ఆదాయపు పన్ను అధికారులు, ఎన్నికల అధికారుల ద్వారా అన్ని వివరాలు కరెక్ట్ గానే ఉన్నాయని తెలుసుకున్న పోలీసులు కంటైనర్లను అనుమతించారు.

కాంగ్రెస్, బీజేపీలను చిత్తుగా ఓడించాలి!

బంజారా గర్జన సభలో ఆర్ఎస్‌పీ పిలుపు

తెలంగాణం, కల్వకుర్తి(మే 02): పార్లమెంట్ ఎన్నికల్లో గ్యారంటీ గారడీలు చేసిన కాంగ్రెస్, కల్లోల బీజేపీని చిత్తుగా ఓడించాలని నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లో ఏర్పాటు చేసిన బంజారా గర్జన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అధికారం కోసం అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో అబద్ధపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ గద్దెనెక్కి తర్వాత హామీలను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. బీజేపీ కేంద్రంలో 400 ఎంపీ సీట్లతో అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దుచేసి బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్లు తొలగిస్తుందని అన్నారు. ఒకవైపు బీజేపీ గిరిజనులను అవమానిస్తూనే, మరోవైపు ఓట్లు అడుగుతుందని విమర్శించారు. రాజకీయాల్లోకి రాకమందు తాను గురుకుల కార్యదర్శిగా పని చేసినప్పుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో పేదింటి బంజారా బిడ్డ మాలోవత్ పూర్ణను ఎవరెస్టు శిఖరం ఎక్కించానని తెలిపారు. గురుకులాల్లో ఎంతోమంది పేద విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరేలా, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించానన్నారు.

కేసీఆర్ పాలనలో తండాలను గ్రామపంచాయతీలుగా చేశారని గుర్తు చేశారు. మంత్రివర్గంలో లంబాడీలకు పదవి దక్కిందని, కానీ కాంగ్రెస్ పాలనలో లంబాడీలకు మంత్రి పదవి దక్కలేదన్నారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చి, గిరిజనుల కోసం ప్రత్యేక గురుకులాలు ఏర్పాటు చేసిన ఘనత భారాసదేనన్నారు. కాంగ్రెస్, బీజేపీలు ఇచ్చే అబద్ధపు హామీలకు మళ్ళీ మోసపోవద్దన్న ఆయన రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బంజారా భాషలో ప్రసంగించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సభలో మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, జెడ్పీటీసీలు అనురాధ పత్యా నాయక్, దశరథ నాయక్ నాయకులు శీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పై మోడీ, రేవంత్ కుట్ర

మోడీ విద్వేషా ప్రసంగాలు ఈసీకి కనిపించవు
రేవంత్ ఫేక్ వీడియోలు పట్టించుకోరు: జగదీష్ రెడ్డి

తెలంగాణం, సూర్యాపేట (మే 2): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రచార నిషేధం నరేంద్రమోడీ, రేవంత్ రెడ్డి కుట్రలో భాగమని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ ని అడ్డుకోకపోతే నష్టం జరుగుతుందనే కుట్ర కు తెర లేపారని అన్నారు. కేసీఆర్ రోడ్ షోతో రేవంత్, మోడీకి వణుకుపుట్టిందని, కేసీఆర్ ప్రభంజనం చూసి భయపడి ఇలా చిల్లర ప్రయత్నంతో ప్రచారం ఆపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ 6చోట్ల రోడ్ షో చేస్తేనే మోడీ, రేవంత్ రెడ్డి కాళ్ల కింద భూకంపం వచ్చిందన్నారు. ఓ కాంగ్రెస్ నాయకుడు తన ఇష్టానుసారంగా చేనేత కార్మికులను తిడితే ఆవేశంతో ఒక్క మాట కేసీఆర్ అంటే దీనిపై చర్యలు తీసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. మోడీ విద్వేషాలు రెచ్చగొట్టేలా చేస్తున్న ప్రసంగాలు, ఫేక్ వీడియోలు, ఫేక్ నోటీసులు సృష్టిస్తున్న రేవంత్ రెడ్డి పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు.

ట్యాక్సీల పేరుతో రేవంత్ రెడ్డి ఢిల్లీకి మూటలు తీసుకెళ్తున్నట్లు సమాచారం ఉంటే మోడీ ఎందుకు కేసులు పెట్టడం లేదని, మోడీ విచారణ సంస్థలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. నిషేధాలు ఏవీ కేసీఆర్ ని ఆపలేవు అన్నారు. కేసీఆర్ ప్రచారంలో ఎందుకు కనిపించడంలేదని ప్రజల్లో చర్చ మొదలైందని జగదీష్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ని ప్రచారం చేయకుండా ఆపడంతో బీఆర్ఎస్ ఓట్ల శాతం పెంచుతుందన్నారు. వీధి రౌడిగా మాట్లాడిన రేవంత్ స్వేచ్ఛగా తిరుగుతుంటే కేసీఆర్ ని మాత్రం ఇంట్లో పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటుకి నోటు కేసులో నిందితుడిగా ఉన్న రేవంత్ రెడ్డి ఆ కేసు ఇక్కడ ఉంటే ప్రభావితం చేస్తారని అనుమానం ఉందని అన్నారు. అందుకే ఇతర రాష్ట్రంలోకి మార్చాలని కోర్టును కోరినట్లు జగదీష్ రెడ్డి చెప్పారు.

సిపిఐ సమావేశాన్ని జయప్రదం చేయండి

తెలంగాణం, నేరేడుచర్ల (మే 02) : ఈనెల మూడో తేదీన హుజూర్నగర్ లోని కౌండిన్య ఫంక్షన్ హాల్ లో జరిగే హుజూర్నగర్ కోదాడ మిర్యాలగూడ నియోజకవర్గస్థాయిలోని అన్ని మండలాల కౌన్సిల్ సభ్యుల సమావేశం జరగనున్నదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు. సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో నల్లగొండ పార్లమెంటు అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సిపిఐ పార్టీ తన సంపూర్ణ మద్దతునిచ్చేందుకు కార్యకర్తలను సమాయత్తం చేసేందుకు ఏర్పాటు చేసిన ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. భారతదేశ సార్వభౌమాధికారం పరిరక్షించబడాలంటే ఇండియా కూటమి అభ్యర్థులనే గెలిపించాలని అన్నారు. ఈ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి పార్లమెంటు అభ్యర్థి రఘువీర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, సూర్యాపేట జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు హాజరవుతున్నారని ఆయన తెలిపారు

ఇంటింటి ప్రచారంలో పాల్గొన్ననాయకులు

తెలంగాణం, తిరుమలగిరి (మే 02)

భువనగిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ ను గెలిపించాలని కోరుతూ తిరుమలగిరి మండల పరిధిలో మామిడాల కోక్యా నాయక్ తండా లో ఇంటింటా ప్రచారం లో పాల్గొన్న తిరుమలగిరి మండల బీఆర్ఎస్ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుమలగిరి మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి తెడ్డు భాస్కర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాకూబ్ నాయక్, నాయకులు దుపటి రవీందర్ కొమ్ము బిక్షం, పి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదింట విద్యా కుసుమం..! జుజ్జూరి పావని శ్రీ

అశ్వారావుపేట, మే 2 (తెలంగాణం): చదువుకు పేదరికం అడ్డుకాదని నిరూపించి పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో నిరుపేద విద్యార్థిని అశ్వారావుపేట మండలం, తిరుమల కుంట గ్రామానికి చెందిన జుజ్జూరి పావని శ్రీ 9.3 జీపీఏ సాధించింది. అశ్వారావుపేట మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల పాఠశాల సెకండ్ గా నిలిచింది. తండ్రి జుజ్జూరి శ్రీనివాస్ (లేటు) తల్లి జుజ్జూరి విజయ రోజు వారి కూలీగా పనిచేస్తుంది. రోజూవారీ వచ్చిన కొద్దిపాటి కూలీ డబ్బుతోనే జీవనాన్ని సాగిస్తూ తమ పిల్లలను చదివిస్తున్నారు.డాక్టర్ కావాలన్నదే మా నాన్న కోరిక డాక్టర్ కావాలనే కలను నిజం చేసుకుంటా అని ఈ సందర్భంగా పావని తెలిపింది. పేదలకు వైద్యం అందించాలనే సంకల్పం ఉంది. ఎంత కష్టమైన నీట్ ద్వారా మంచి కళాశాలలో వైద్య వృత్తి సీటు సాధిస్తా అని ధీమా వ్యక్తం చేసింది. మా నాన్న చనిపోయిన దగ్గర నుండి తన తల్లి కూలీ పనులు చేస్తూపడుతున్న బాధను చూడలేక పోతున్న, డాక్టర్నై తన తల్లికి , గ్రామానికి మంచి పేరు తెస్త అని జుజ్జూరి పావని వెల్లడించింది..

మల్లారంలో దాహం దాహం

మండుటెండలో ప్రజల అవస్థలు

తెలంగాణం, పినపాక (మే 02) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని మల్లారం గ్రామంలో తీవ్రమైన త్రాగునీటి సమస్య ఏర్పడింది. నెల రోజుల నుండి త్రాగడానికి నీరు లేక ప్రజలు మండుటెండలోఅవస్థలు పడుతున్నారు.గ్రామంలో నెలరోజుల నుండినల్లాలు రాక,త్రాగడానికి నీరు లేక గ్రామ ప్రజలు అల్లుడు. గ్రామపంచాయతీ వారు వారానికి రెండుసార్లు వాటర్ ట్యాంకర్ పంపిస్తే ప్రతి ఇంటికి కేవలం రెండు మూడు బకెట్ల వాటర్ మాత్రమే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నారని ఈ నీటితో కుటుంబమంతా ఎలా స్నానాలు చేయాలని ప్రజలు వాపోతున్నారు. అధికారం దృష్టికి సమస్యను తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేదని గ్రామస్తులు అంటున్నారు. కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజలకు కనీసం త్రాగడానికి అయినా నీరు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

తెలంగాణం, ఖమ్మం (మే 02): ఉన్నత లక్ష్యం ఏర్పరచుకొని, లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఎస్ఎస్ సి 2024 వార్షిక ఫలితాలలో 10 కి 10 జిపిఏ సాధించిన 16 మంది ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులను గురువారం నూతన కలెక్టరేట్ లో విద్యాశాఖచే నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, విద్యార్థులను అభినందించి, శాలువా తో సత్కరించి, జ్ఞాపిక ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులు ప్రోత్సహించి, వారు ఎంచుకున్న లక్ష్య సాధనకు సహకరించాలన్నారు. విద్యార్థులు పరీక్షకు ఎలా సంసిద్ధమయ్యారు, వారి కుటుంబ నేపథ్యం, వారి భవిష్యత్ ప్రణాళికలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆ లక్ష్యసాధనకు తగిన ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. దీనికోసం విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ తరపున తగిన మార్గదర్శనం చేయాలని ఆయన తెలిపారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిఈఓ సోమశేఖర శర్మ, సిఎంఓ రాజశేఖర్, డిసీఈబి కార్యదర్శి నారాయణ, ఆర్ సి ఓ లు ప్రత్యూష, అంజలి, విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల ఫస్ట్ లెవల్ తనిఖీ పూర్తి

తెలంగాణం ఖమ్మం, (మే 02)

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అదనపు ఈవీఎంల ఫస్ట్ లెవల్ తనిఖీని గురువారం ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ పరిశీలించారు. నూతన కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం, వివిప్యాట్ల గోడౌన్ లో చేపట్టిన అదనపు ఈవీఎంల ఫస్ట్ లెవల్ తనిఖీని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో 35 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు, నోటా తో కలిపి 36 అవుతున్నారని అన్నారు. ఒక్కో బ్యాలెట్ యూనిట్లో 16 మంది అభ్యర్థులకు అవకాశం ఉన్నందున, ఎన్నికల నిర్వహణకు 3 బ్యాలెట్ యూనిట్ ల అవసరం ఉందన్నారు. ఇందుకై అదనపు ఈవీఎంలను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. ఈవీఎం గోడౌన్ లో ఉన్న వైరా అసెంబ్లీ సెగ్మెంట్ కు చెందిన 252 బ్యాలెట్ యూనిట్లు, 252 కంట్రోల్ యూనిట్లు, అదనంగా కేటాయించిన 2200 బ్యాలెట్ యూనిట్ల ఫస్ట్ లెవల్ తనిఖీలు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో బుధవారం నుండి చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యూపీ సీఎం సంచలన వ్యాఖ్యలు

తెలంగాణం, ఉత్తరప్రదేశ్ (మే 2)

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఎస్టీ, ఎస్సీ, ఓబీసీ రిజర్వేషన్లకు కోత విధించి ముస్లింలకు కట్టాపెడుతారన్నారు. లోక్ సభ ఎన్నికల్లో భాగంగా ఏటాలో నిర్వహించిన భారీ బహిరంగ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు.

ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ.. "కాంగ్రెస్, ఎస్పీ కూటమి పట్ల ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. విపక్ష ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఎస్టీ, ఎస్సీ, ఓబీసీ రిజర్వేషన్లకు కోత విధించి ముస్లింలకు కేటాయించాలని చూస్తుంది. దేశాన్ని ఇస్లామీకరణ చేసి తాలిబన్ల వ్యవస్థను అమలు చేయాలనే ఉద్దేశంతో.. దేశాన్ని విభజించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. మరోవైపు తాము మైనారిటీలకు వారు కోరుకున్న ఆహారం తీసుకునే స్వేచ్ఛ కల్పిస్తామని చెబుతున్నారని అన్నారు. యూపీలో గోవును చంపడం నిషేధించబడింది అని సీఎం యోగి అన్నారు.

దానిని తీసేసెందుకు కూటమి ప్రయత్నిస్తుందని ఆయన ఆరోపించారు. మైనారిటీలు కోరుకునేది మెజారిటీ ప్రజలకు అభ్యంతరకరమైన గోమాంసమని యోగి పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎస్పీ కూటమికి ఓటు వేస్తే మళ్లీ పాపం చేసినట్టే అవుతుందని" ఆయన అన్నారు.

గోల్డీ బ్రార్ బ్రతికే ఉన్నాడు

అమెరికా పోలీసుల ప్రకటన

తెలంగాణం, చండీఘడ్ (మే 02) : పంజాబీ సింగర్ సిద్ధూ మూసేవాలా హత్య కేసులో ప్రధాన నిందితుడైన గోల్డ్ బ్రార్‌ను అమెరికా పోలీసులు హతమార్చినట్లు ఇవాళ సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అయ్యాయి. అయితే ఆ వార్తలను ఖండిస్తూ అమెరికా పోలీసులు ప్రకటన జారీ చేశారు. కాలిఫోర్నియాలోని ఫ్రెస్నోలో గోల్డీ బ్రార్ హత్య జరిగినట్లు తొలుత వార్తలు వ్యాపించాయి. గోల్డీ బ్రార్‌తో పాటు మరో ఇద్దరు వ్యక్తులు సెంట్రల్ ఫోరోజోనాలో జరిగిన కాల్పుల్లో హతమైనట్లు ఓ అమెరికా వెబ్‌సైట్ తన కథనంలో చెప్పింది. అయితే వైరల్ వార్తలు వ్యాపిస్తున్న నేపథ్యంలో ఫ్రెస్నో పోలీసులు ఓ ప్రకటన రిలీజ్ చేశారు. ఆ కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయింది 37 ఏళ్ల గ్జావియర్ గ్లాడ్నే అని పోలీసులు తెలిపారు.

కారు ఢీకొట్టడంతో గాల్లోకి ఎగిరిపడిన మహిళ

తెలంగాణం, చెన్నై(మే 02): కారు ఢీకొట్టడంతో ఒక మహిళ గాల్లోకి ఎగిరి 20 అడుగుల దూరంలో పడింది. అయినప్పటికీ ప్రాణాలతో బయటపడింది. తీవ్రంగా గాయపడిన ఆ మహిళ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. తమిళనాడులోని ఈరోడ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఒక మహిళ క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు దాటేందుకు వేచి ఉంది. ఇంతలో అదుపు తప్పిన ఒక కారు వేగంగా ఆమెను ఢీకొట్టింది. దీంతో ఆ మహిళ గాల్లోకి ఎగిరింది. ఆమె ఉన్న చోటు నుంచి 20 అడుగుల దూరంలో పడింది. ఆ మహిళ తల, భుజాలు, మణికట్టుకు తీవ్రగాయాలయ్యాయి. దీంతో ఆమె ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. కాగా, ఆ మహిళను అభినయగా పోలీసులు గుర్తించారు. బ్యాంక్‌లో క్లర్క్‌గా ఆమె పని చేస్తున్నదని తెలిపారు. ఆసుపత్రి నుంచి ఇంటికి తిరిగి వెళ్తుండగా రోడ్డు ప్రమాదం బారిన పడిందని చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

ప్రజ్వల్ రేవణ్ణపై లుక్ అవుట్ నోటీసులు జారీ

తెలంగాణం, కర్ణాటక (మే 02) : దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కర్ణాటక సెక్స్ స్కాండల్ కేసులో ప్రధాన నిందితుడైన మాజీ ప్రధాని హెచ్‌డీ దేవేగౌడ మనవడు ప్రజ్వల్ రేవణ్ణ పై లుక్ అవుట్ నోటీసులు జారీ అయ్యాయి. ఆయన కనిపించిన వెంటనే అరెస్ట్ చేసే విధంగా సిట్ వారెంట్ జారీ చేసింది. కాగా, లోక్‌సభ ఎన్నికల వేళ కర్ణాటకలో సెక్స్ స్కాండల్ కేసు తీవ్ర దుమారానికి దారి తీసిన విషయం తెలిసిందే. ఈ కేసులో దేవేగౌడ కుమారుడు రేవణ్ణ మనవడు ప్రజ్వల్ రేవణ్ణపై లైంగిక ఆరోపణలు నమోదయ్యాయి. ఈ కేసును ప్రత్యేక దర్యాప్తు సంస్థ సిట్ దర్యాప్తు చేపడుతోంది. ఇందులో భాగంగా విచారణకు హాజరవ్వాలని తండ్రీ కొడుకులకు నోటీసులు జారీ చేసింది. 24 గంటల్లోగా ఎస్పీ సీమా లాట్కార్ ముందు హాజరుకావాలని ఆదేశించింది. అయితే, తనకు సమయం కావాలని ప్రజ్వల్ రేవణ్ణ సిట్ అధికారులను కోరారు. 'సిట్ ముందు హాజరుకావడానికి 7 రోజుల సమయం కావాలి.

ఆడాళ్లూ మీకు జోహార్లు!

బాబా వారి ఆలయ నిర్మాణంలో ఒక్కటై కదిలిన మహిళా శక్తి

తెలంగాణం, ఆర్కే పురం(మే 02): ప్రతి మగాడి విజయం వెనక ఒక స్త్రీ ఉంటుందంటారు. శక్తిలా తోడుగా, నీడగా అన్నివేళలా సహకరిస్తుంటుందనేది పెద్దల మాట. అయితే ఇక్కడ ఈ ఆలయం నిర్మాణం వెనక ఈ మహిళామూర్తులు అందరూ ఉన్నారనేది నిజం. మగాళ్లు బయట ప్రపంచంలో ఎంతగా ఎన్ని చేసినా, వారిని అనుక్షణం ప్రోత్సహించేది ఇంట్లో ఉన్న ఈ మహాలక్ష్మలే. వారే గనుక ప్రోత్సహించకపోతే ఎవరూ ముందడుగు వేయలేరు.

ఆర్కేపురం డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీ రోడ్ నెం.3లో ఉన్న శ్రీ షిర్డీ సాయినాథుని మందిరం నిర్మాణం త్వరితగతిన పూర్తి కావడానికి ఇక్కడున్న మహిళల ప్రతి ఒక్కరి కృషి దాగుంది. తమ పతులు ఆలయ నిర్మాణానికి పూనుకుంటే, వారికి చోదక శక్తిగా నిలిచింది వీరే. గురువారం నాటి పూజా కార్యక్రమం అనంతరం పలకరించగా తమ ఆనందాన్ని పంచుకున్నారు. బాబా వారికి క్రమం తప్పకుండా పూజలు నిర్వహిస్తున్నామని మహిళా భక్తులు తెలిపారు. తమ కాలనీలో ఆలయ పునర్నిర్మాణం త్వరగా పూర్తికావడం.. అందరూ ఒక్కటై ముందుకు సాగడం తమకు సరికొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. బాబా చెప్పిన ప్రకారం శ్రద్ధతో, సభక్తికంగా గురుపూజ చేసుకుంటున్నామని, అందరూ బాగుండాలని, సాయిబాబా కృప అందరిపై ఉండాలన్నదే తమ అభిలాషగా పేర్కొన్నారు.

పేలిన పార్సిల్.. ఇద్దరు మృతి

మరో ఇద్దరికి గాయాలు



తెలంగాణం, అహ్మదాబాద్ (మే 02) : ఒక ఇంటికి డెలివరీ చేసిన పార్సిల్ పేలింది. ఈ సంఘటనలో ఒక వ్యక్తి, అతడి కుమార్తె మరణించారు. మరో ఇద్దరు కుమార్తెలు తీవ్రంగా గాయపడ్డారు. గుజరాత్‌లోని వడాలిలో ఈ సంఘటన జరిగింది. ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసిన వస్తువు పార్సిల్ ద్వారా ఒక ఇంటికి డెలివరీ అయ్యింది. అయితే ఆ పార్సిల్ పేలింది. జితేంద్ర హీరాభాయ్ వంజారా, ఆయన కుమార్తె భూమిక వంజారా ఈ సంఘటనలో మరణించారు. 9, 10 ఏళ్ల వయస్సున్న మరో ఇద్దరు కుమార్తెలు తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై స్థానికులు భయాందోళన చెందారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బాంబు స్క్వాడ్‌ను రప్పించి ఆధారాలు సేకరించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేశారు. పార్శిల్‌ను ఎవరు డెలివరీ చేశారు? అది ఎందుకు పేలింది? అన్న దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి కేంద్రం ప్రారంభం

తెలంగాణం, వికారాబాద్ (మే 02): వికారాబాద్ జిల్లాదౌల్తాబాద్ మండల కేంద్రంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన పిఏసిఎస్ సీఈవో అనంతయ్య, ఏవో వైష్ణవి దౌల్తాబాద్ గ్రామ సెక్రెటరీ గోపాల్ నాయక్. రైతులు పండించిన వరి ధాన్యాన్ని పొలాల దగ్గర ఉన్న కల్లాల దగ్గరనే ఆరబెట్టుకుని తాలు లేకుండా 17% తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ మల్కరాజ్ ఎంపీటీసీ మంజుల దస్తప్ప, దౌల్తాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ శిరీష రమేష్, డైరెక్టర్ లు నర్సిములు, ఓలగిరి ఆశప్ప, కుర్వ మొగుళప్ప, పిఏసిఎస్ సిబ్బంది యల్లా రెడ్డి, వెంకటేష్,ఇస్మైల్, శేఖర్ రైతులు గోవింద్ రెడ్డి, తిమిడేపల్లి వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

గ్యారెంటీ లేని గ్యారెంటీ హామీలతో మోసపోవద్దు

పార్లమెంటరీ అభ్యర్థి మాలోతు కవిత

తెలంగాణం, ఖానాపురం (మే02): గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే గ్యారెంటీ లేని గ్యారెంటీ హామీలతో ప్రజలను మోసంచేసిన హస్తం గుర్తుకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గునపం దింపాలని బీఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంటరీ అభ్యర్థిని మాలోతు కవిత అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తో కలిసి ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన అనంతరం గ్రామంలోని ఈదుల చెరువు వద్ద ఉపాధి కూలీల వద్దకు వెళ్లి పలకరిస్తూ కారుగుర్తుకు ఓటువేయాలని అభ్యర్థించారు. అనంతరం చెరువుకట్ట వద్దనే ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణంలోనా గెలుపు కోరుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్ షో ను విజయవంతం చేసిన ప్రతి పార్టీ కార్యకర్తకు ఆ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. 420 దొంగ హామీలతో ప్రజలు మరోసారి మోసపోకుండా పార్లమెంట్ వేదికగా తెలంగాణ హక్కుల కోసం, మన ప్రాంత ఉనికి చాటి చెప్పడం కోసం ప్రశ్నించే గొంతుకగా అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ యాకూబ్ పాషా,పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ లు మౌలానా,గుగులోతు బాలు నాయక్ పార్టీ నాయకులు నాగరాజు, రాజశేఖర్, ఎల్లయ్య, రవి,ప్రశాంత్, అనిల్, సర్వర్, నర్సయ్య, అంబేద్కర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ఆవరణం అంతా చెత్తా.. చెదారం

తెలంగాణం, రుద్రంగి, (మే 02) : రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ టెంపుల్ ఆవరణం అంతా చెత్తా చెదారంతో నిండింది. మరోవైపు ప్రధాన రహదారి పక్కనే చెత్తా పడేసిన పట్టిచ్చుకునే నాధుడే కరువయ్యాడు. ఆలయానికి వచ్చిపోయే భక్తులు నానా ఇబ్బందులు పడుతున్నారు. చెత్తా చెదారంతో నిండి అపారిశుధ్యం తాండవిస్తుంది. ఇదెక్కడి దారుణం అంటూ అటు స్థానికులు ఇటు ఆలయానికి వచ్చిన భక్తులు విమర్శిస్తున్నారు. గ్రామంలో ప్రతిరోజు చెత్తబండి తిరుగుతున్న దానిని పట్టించుకోకుండా ఆలయ ఆవరణలో వివిధ రకాల వ్యర్థాలను డంప్ చేయడంపై ప్రజల్లో అవగాహన లోపం కనిపిస్తుంది. ఇప్పటికైన అధికారులు స్పందించి ఆలయం ఆవరణలో ఉన్న చెత్తను తొలగించి అలాగే చెత్తను డంప్ చేసే వ్యక్తులను గుర్తించి వారికి అవగాహన కల్పించాలని పలువురు కోరుతున్నారు.

పాలకుర్తి సత్తా చాటాలి: యశస్వినీ రెడ్డి

తెలంగాణం, పాలకుర్తి (మే 02): జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో ఉన్న మైలారం, చెన్నూరు గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల నేపత్యంలో స్థానిక ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నూరు ప్రచారంలో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో పాలకుర్తి సత్తా చాటాలి, కడియం కావ్యకి అఖండ మెజారిటీ అందించాలన్నారు. గత 15 ఏళ్లుగా పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు నరకాన్ని అనుభవించారు గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రైతులు హరిగోసపడ్డారు. ఈ ప్రాంత రైతాంగానికి ప్రతి ఎకరాకు సాగు మీరు అందించే బాధ్యత నాదంటూ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ముఖ్యనాయకులు, సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, వివిధ గ్రామ కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

ఓర్వలేక కుట్ర చేసి ఈసీ చేత నోటీసులు

ఎంపీ వద్దిరాజు

తెలంగాణం, ఖమ్మం (మే 02): రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ ఖమ్మం లోకసభ నియోజకవర్గ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధులతో కలిసి టూటౌన్ పోలింగ్ బూత్ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,మన పార్టీ అధినేత కేసీఆర్ ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలలో మూడు రోజుల పాటు జరిపిన బస్సు యాత్ర, రోడ్ షోలు విజయవంతం అయ్యయని అన్నారు. ఇది చూసి ఓర్వలేక కాంగ్రెస్ బీజేపీలు కుట్ర చేసి ఈసీ చేత నోటీసులు ఇప్పించాయి అని విమర్శించారు. మన పార్టీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పక్కా లోకల్, ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి ఢిల్లీలో ఉంటారో, బెంగళూరులో నివసిస్తారో, ఎక్కడ ఉంటారో తెలియని పరిస్థితి. బీఆర్ఎస్ ఎంపీలు మాత్రమే తెలంగాణ హక్కుల కోసం పార్లమెంటులో బాగా కొట్లాడుతారని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి చాలా హామీలను నెరవేర్చుకోవలసి ఉంది. ఇందుకు నాగేశ్వరరావు సరైన నాయకుడు అని అన్నారు. నామా గెలుపుకు అందరం కలసికట్టుగా పనిచేద్దాం అని పిలుపు ఇచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నగర శాఖ అధ్యక్షులు పగడాల నాగరాజు, నాయకులు శీలంశెట్టి వీరభద్రం, పొన్నం వెంకటేశ్వర్లు, దోరేపల్లి శ్వేత, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల పోలింగ్ సమయం పెంపు

తెలంగాణం, కామారెడ్డి (మే 02): పార్లమెంట్ ఎన్నికల సమయాన్ని ఒక గంట పెంచుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందని, కామారెడ్డి జిల్లా కలెక్టర్ జ్యోతిష్మి పాటిల్ తెలిపారు. సాధారణంగా ఎన్నికల సమయాన్ని ఉదయం 7 గంటల నుంచి 5 గంటల వరకు ఉంటుందని, ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ సమయం పెంచినట్లు తెలిపారు. ఈ సమయం పెంపు వల్ల ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోని అవకాశం ఉందన్నారు.పట్టణ ప్రాంతంలో ఓటింగ్ శాతం తక్కువగా అవ్వడంతో, ప్రస్తుత వేసవి సెలవులు, ఎండల తీవ్రత వల్ల సమయం పెంచిందన్నారు. సాధ్యమైనంతవరకు ఉదయాన్నే ఓటు హక్కును వినియోగించుకుని వంద శాతం నమోదు అయ్యేవిధంగా చూడాలన్నారు. పారదర్శకంగా ర్యాండమైజేషన్ పూర్తయిందని, ప్రజా ప్రతినిధుల సమక్షంలో ప్రక్రియ పూర్తయిందని కలెక్టర్ అన్నారు జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి 19 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నందున అదనపు బ్యాలెట్లు అవసరం ఉన్నందున అనుబంధ ర్యాండమైజేషన్ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రమోహన్ రాజకీయ పార్టీ ప్రజా ప్రతినిధులు ఈవీఎంల పర్యవేక్షకులు,పాల్గొన్నారు.

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ, కామారెడ్డి, సెగ్మెంట్ వాసులు ఎన్నికలకు సంబంధించి ఎలాంటి అంశాలనైనా సాధారణ పరిశీలకుల దృష్టికి తేవాలన్నారు.ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సాయంత్రం 6 గంటల నుండి ఏడు గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు. సందేహాలు, సలహాలు సూచనలు ఇవ్వడానికి, నేరుగా కలవలేని వారికి 7995692890 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించాలని కోరారు.

కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం

తెలంగాణం, మంగపేట (మే02)

ములుగు జిల్లా మంగపేట మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరచి జిల్లా ర్యాంకులను సొంతం చేసుకున్న ఎక్కటి సరోజని శేషారెడ్డీ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకునికి, విద్యార్థులకు అరుదైన గౌరవం దక్కినట్లు కళాశాల ప్రిన్సిపాల్ గూళ్ల వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రతిభకు పట్టం కడుతూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం వారికి సన్మానం చేసినట్లు ప్రిన్సిపాల్ వెల్లడించారు ప్రభుత్వ జూనియర్ కళాశాల, భౌతికాశాస్త్ర అధ్యాపకుడు ఏం సంతోష కుమార్ గత మూడు సంవత్సరాలుగా తన సబ్జెక్టు లో వంద శాతం ఫలితాలు సాధించి నందుకుగాను ఉత్తమ అధ్యాపకునిగా, ద్వితీయ సంవత్సరం విద్యార్థి షేక్ సనా ఎంపిసీలో 1000 మార్కులకు గాను 967 మార్కులు సాధించి జిల్లా ప్రథమ ర్యాంకును పొందగా.

ఇదే కళాశాలకు చెందిన సీఈసీ విద్యార్థి కల్లెబోయిన మనోజ్ కుమార్ 1000 మార్కులకు గాను 755 మార్కులతో సీఈసీ జిల్లా టాపర్ గా నిలిచారని, ఉత్తమ ఫలితాలు సాధించిన అధ్యాపకులకు, విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్న అధ్యాపకుడు ఏం సంతోష్‌కుమార్, విద్యార్థులు షేక్ సనా, కె మనోజ్ కుమార్ ల ప్రతిభను గుర్తిస్తూ కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రశంసా పత్రము,శాలువా, మెమొంటోలతో వారిని సత్కరించినట్లు గూళ్ల వెంకటయ్య తెలిపారు. తమ కళాశాల అధ్యాపకునికి, విద్యార్థులకు అరుదైన గౌరవం దక్కడం పట్ల ప్రిన్సిపాల్ గూళ్ల వెంకటయ్య, కళాశాల అధ్యాపకులు రేణుకాదేవి, జ్యోతిర్మయి, అనిల్ కుమార్, రవీంద్ర నాయక్, శ్రీనివాస్, లక్ష్మణ, చిరంజీవి,రాజు, వైష్ణవి, వందన, లక్ష్మీలు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రానికి ఆరెంజ్ అలెర్ట్.!

తెలంగాణం, హైదరాబాద్ (మే 2): రాష్ట్రానికి హైదరాబాద్ వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది. గత నాలుగు రోజులుగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉందని, మరో నాలుగు రోజులు కూడా ఉష్ణోగ్రతలు తీవ్ర స్థాయిలో ఉంటుందని అధికారులు తెలిపారు. ఎల్ యినో ప్రభావం కారణంగా రాష్ట్రం మీద ఎండ తీవ్రత ఉంటుందని అన్నారు. ఈ క్రమంలో నింబస్ మేఘాలు ఏర్పడం లేదన్నారు. ఉత్తరాది కన్న దక్షిణాది నుండి విస్తున్న గాలులో ఎక్కువ ఉన్నాయి అందుకే ఎండ తీవ్రత, ఉక్కపోత వాతావరణం ఉంటుందన్నారు. ఈ నెల 6వ తేదీ తర్వాత రాష్ట్రం పైన ద్రోణి ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు ఈ నెల రోజులు జాగ్రత్తలు పాటించాలని, రైతులు వ్యవసాయం పనులు ఉదయం, సాయంత్రం వేళల్లో చేయాలని సూచించారు. నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగుడం, ఖమ్మం, నల్గొండ, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జోగులాంబ గద్వాల్ ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్ ప్రకటించింది.

తెలంగాణ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసే కుట్ర

ప్రచార సభలలో పెద్ది సుదర్శన్ రెడ్డి

తెలంగాణం, నర్సంపేట (మే02): మహబూబాబాద్ పార్లమెంటరీ అభ్యర్థిని మాలోతు కవిత గెలుపు కోరుతూ బుధవారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహించిన రోడ్ షోకు నర్సంపేట నియోజకవర్గం నుండి వేలాదిగా తరలిన పార్టీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఇదే ఉత్సాహంతో గత ఎన్నికల్లో జరిగిన నష్టాన్ని పూడ్చడం కోసం ఈసారి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని మాలోతు కవిత గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు విశేషంగా కృషిచేసి కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలని నర్సంపేట నియోజకవర్గ కార్యకర్తలను, నాయకులను, పార్టీ శ్రేణులను కోరారు. కేసీఆర్ ఒక్కరే తెలంగాణ రాష్ట్ర హక్కులను సాధిస్తారని ప్రజలు దృఢ నిశ్చయంతో ఉన్నారని, మరోసారి మోసపోకుండా ఈసారి కారు గుర్తుకు ఓటు వేస్తారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి జరుగుతున్న జలవనరుల దోపిడీపై పార్లమెంటులో గర్జించే గళం బీఆర్ఎస్ పార్టీది అయితేనే మన హక్కులు సాధిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి గోదావరి నది జలప్రాదాయని, కేసీఆర్ సారథ్యంలో కట్టిన ప్రాజెక్టులను నిర్వీర్యం చేసే కుట్రను కేంద్రం చేస్తుందని మండిపడ్డారు. మనం ఎంతో కష్టపడి నిర్మించుకున్న రామప్పపాకాల ప్రాజెక్టుకు కూడా నీళ్లురాక ప్రమాద పరిస్థితి ఏర్పడుతుందని వీటన్నిటిని తిప్పి కొట్టాలంటే తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీనే ఆయుధమని అన్నారు. ఈ రెండు జాతీయ పార్టీల కుట్రలను ఎదిరించడం కోసం జనాల్లోకి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాగానే ప్రజల్లో అనూహ్య మార్పు వచ్చి కేసీఆర్ కు మద్దతుగా స్వచ్ఛందంగా జనం రోడ్ల మీదకి వస్తున్నారని ఏ సర్వేలు చూసిన బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలవబోతున్నారని ప్రజల్లో కేసీఆర్ వస్తున్న ఆదరణ చూసి, కుట్రపూరితంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై ఎన్నికల కమిషన్ మీద ఒత్తిడి తెచ్చి కేసీఆర్ గొంతును 48 గంటలు నొక్కి పడితే పార్టీ కార్యకర్తలుగా 96 గంటలు పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ ను తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం చేయకుండా 48 గంటలు ఆంక్షలు విధించడం అప్రజాస్వామికమనిన్నారు.

రేవంత్ రెడ్డి సభల్లో పేగులు తీస్తా,తుపాకులతో కాలుస్తామన్న ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. రెండు జాతీయ పార్టీలకు బుద్ధిచెప్పి రెట్టింపు స్థాయిలో కేసీఆర్ కు మద్దతుగా నిలబడి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రజలు, బిఆర్ఎస్ శ్రేణులు కృషి చేయాలని కోరారు.

రైతులకు భూసార పరీక్ష మేళా

తెలంగాణం కమలాపూర్ (మే 02) : కమలాపూర్ మండలం పంగిడిపల్లి గ్రామంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఇండియా (బీసీఐ) ఉత్తమ పత్తి యాజమాన్య పథకం నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో భూసార పరిక్షా మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మహేందర్ మాట్లాడుతూ మానవులకు రక్త పరిక్షా ఏ విధంగానో అదే విధంగా నేల తల్లికి మట్టి పరిక్షా అంత అవసరం కాబట్టి రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకొని నేల అరోగ్య స్థితి ఎలా ఉందొ తెలుసుకోవాలి. ఇందులో భాగంగా నేలలో ఉన్న నత్రజని, ఫాస్ఫరస్, పొటాషియం వంటి స్థూల పోషకాల సామర్థ్యం తెలుసుకొని వాటి ఫలితాలు ఆధారంగా సూచించిన మోతాదులో సూచించిన పద్ధతులు పాటిస్తూ ఎరువులు వాడుకోవాలని సూచించాడు.ఈ రోజున వచ్చిన ఫలితాలలో ముఖ్యనంగా భాస్వరం అనేది నేలలో మధ్యస్థ స్థాయి కంటే ఎక్కువగా ఉంది కాబట్టి దీని వల్ల రానున్న రోజులలో పోషకాల లోపాలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి రైతులు భాస్వరం సంబంధించిన ఎరువులు అయినా కంప్లెక్స్ ఎరువులను తగ్గించి వాడుకోవాలని తెలపాడు.అదే విధంగా నేలలో నిక్షిప్తామై ఉన్న భాస్వరం నిల్వలను మొక్కకు అందుబాటులోకి తీసుకురావడానికి భాస్వరం కరిగించే బ్యాక్టీరియా వాడాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంగిడిపల్లి గ్రామ రైతులు 60 మంది వరకు పాల్గొని భూసార పరీక్షలు చేయించుకొని వెంటనే ఫలితాలు పొందారు .ఇప్పటి నుండి 10 రోజుల వరకు మండలంలోని అన్ని గ్రామాలలో భూసార పరీక్షలు నిర్వహిస్తామని బీసీఐ క్షేత్ర సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసిఐ క్షేత్ర సిబ్బంది కంచం అనిల్, రఘు,రాకేష్, పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన కాజీపేట ఏసిపి

తెలంగాణం, కమలాపూర్ (మే 02): పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ఏసిపి పుప్పాల తిరుమల్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతుల కల్పన, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని ఆదేశించారు.లోక్ సభ ఎన్నికలలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తల గురించి బూత్ లెవెల్ ఆఫీసర్ లకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో కమలాపూర్ సిఐ ఈ హరికృష్ణ, ఎస్సై వీరభద్రరావు పలువు రుపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా

ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

తెలంగాణం, కుత్బుల్లాపూర్, (మే 02): నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద తెలిపారు. కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ని మర్యాద పూర్వకంగా కలిసి పలు శుభకార్యాలకు ఆహ్వానించగా, మరికొందరు కాలనీలలో నెలకొని ఉన్న సమస్యలను ఎమ్మెల్యేకి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో సత్తా చాటిన నవజ్యోతి హై స్కూల్

తెలంగాణం, కుత్బుల్లాపూర్, (మే 02): కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద ఐడిపిఎల్ నవ జ్యోతి హై స్కూల్ కరస్పాండెంట్ ఇందిరా ఆధ్వర్యంలో పదవ తరగతి ఫలితాల్లో 10/10 జిపిఏతో ఉత్తమ ఫలితాలు సాధించిన 30 మంది విద్యార్థులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు మార్కుల కోసమే కాకుండా సబ్జెక్టులపై పూర్తిస్థాయి పట్టును సాధించినట్లయితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అన్నారు. 10/10 జిపిఎ సాధించిన 30 మంది విద్యార్థులకు పదివేల రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని ఎమ్మెల్యే చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సరసనపల్లి లో నీళ్ల కోసం తండ్లాట

తెలంగాణం, మహబూబాబాద్ (మే 02): మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం సరసన పల్లి గ్రామం లో నీళ్ల కోసం తండ్లాడుతున్నారు. గత పదేళ్లలో నీటి కొరత లేదని గ్రామస్తులు, మహిళలు అన్నారు. నేటి ఈ పరిస్థితికి ఆవేదన వ్యక్తం చేస్తూ కాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మంచినీటి సదుపాయాలు కల్పించాలని, లేకపోతే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేసేది లేదని తెగేసి చెప్తున్నారు.

భానుడి ప్రతాపానికి జనం విలవిల

తెలంగాణం, నల్లగొండ (మే 02) : నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రోజురోజుకు భానుడి ప్రతాపం పెరిగి జనం అల్లాడుతున్నారు. మాడుగుల పల్లి మండలంలో అత్యధిక ఉష్ణోగ్రత 46 డిగ్రీల గా నమోదైనది అని స్థానికంగా ఉండే జనం గతంలో ఇంత అత్యధికమైన ఎండలు లేవని అంటున్నారు. గత నెల ఏప్రిల్ నుండి ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 11 తర్వాత ఇంట్లో నీళ్ళు కూడా ముట్టుకునే పరిస్థితి లేదు ఫ్రిడ్జికాని కుండ లోని వాటర్ గాని వాడే పరిస్థితి. ఒక వైపు ఎండలు మండిపోతున్నాయి మరో వైపు పార్లమెంటు ఎన్నికల హడావుడి తో జనం అల్లాడుతున్నారు. రోజు వారి కూలీల పరిస్థితి విషమంగా ఉందని మండే ఎండల్లో జనం మృత్యువాత పడుతున్నారు. ప్రతి ఊర్లలో అక్కడక్కడ మంచినీటి సరఫరా చేయాలని జాతీయ రహదారిపై మంచి నీటి కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెపుతున్నారు. కానీ ప్రభుత్వాలు ఇవేవి పట్టించుకునే స్థితిలో లేవని ప్రజలు విమర్శిస్తున్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

తెలంగాణం, నేరేడుచర్ల (మే 02)

నేరేడుచర్ల మండల పరిధి జడ్పీ హైస్కూల్ల లో ఎస్ఎస్సి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండల స్థాయి ప్రథమ , ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులు పాఠశాల స్థాయి ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ క్లబ్ సభ్యులు దాతల సహకారంతో నగదు ప్రోత్సాహకాలు అందించి ఘనంగా సత్కరించింది. మెరుగైన ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలకు శుభాకాంక్షలు తెలిపారు.

9.7 జీపీఏ ఉదయశ్రీ (పెంచికల్ దిన్న) స్వప్న (దిర్శించర్ల) 9.2 కావ్య (దిర్శించర్ల) జస్వంత్ (పెంచికల్ దిన) హారిక హిందూ సోమవరం) 9.0 అనిత (నేరేడుచర్ల) వర్ష (దాచారం) 8.7 ఎస్.కె సైదాబీ (నేరేడుచర్ల) భరత్ (మేడారం) 8.3 శివ కుమార్ వైష్ణవి చింతకుంట్ల) త్రివేణి (మేడారం) మహేశ్వరి (దాచారం) ఆనంద్ (చింతకుంట్ల) లను ఘనంగా సత్కరించారు. కొణతం సత్యనారాయణ రెడ్డి, క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, ఉపాధ్యక్షుడు రాచకొండ శ్రీనివాసరావు, గుండా సత్యనారాయణ శాలువాలు, బండవత్

సైదులు నాయక్, కుక్కడప్పు సైదులు, తోట శ్రీనివాస్, రాచకొండ అంజయ్య, ఎడవల్లి కృష్ణయ్య, జానయ్య, కర్రి సూరిబాబు దాతలుగా కార్యక్రమాన్ని నిర్వహించారు. క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ నేరేడుచర్ల హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ ఉత్తమ ఫలితాల సాధనలో ప్రభుత్వ పాఠశాలలు ముందంజలో ఉన్నాయని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో చదువుల్లో రాణిస్తూ ఉన్నత స్థానాల్లో నిలవాలని కోరారు. క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ క్లబ్ సభ్యులు దాతల సహకారంతో చదువుల్లో రాణించే విద్యార్థులకు మరిన్ని ప్రోత్సాహకాలు క్లబ్ ద్వారా అందిస్తామని అన్నారు. దాత కొణతం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, మెరుగైన ఫలితాల సాధనలో ప్రభుత్వ పాఠశాలలు ముందంజలోఉండడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో,క్లబ్ ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాసరావు,కర్రి సూర్యనారాయణ రెడ్డి,గుండా సత్యనారాయణ,కార్యదర్శి జిలకర రామస్వామి,పూర్వ అధ్యక్షులు సుంకరి క్రాంతి కుమార్,కందిబండ శ్రీనివాస రావు,సభ్యులు ఎం సైదులు,ఎస్.కె యూసఫ్,చిత్రం విశ్వనాథ్,ఉపాధ్యాయులు రాఘవరెడ్డి,రషీద్ ఖాన్,వి శ్రీనివాస రావు,బాలు తదితరులు పాల్గొన్నారు.

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు మాదే

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

తెలంగాణం, పాలకుర్తి (మే 02): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండల పరిధిలోని మదూర్, వెలికట్ట, భూక్యా తండా, పెద్దమంగ్యాతండా, టీక్యతండా, చింతల పల్లి కొమ్మనపల్లి తండా, హచ్చుతండా,గుర్తురు, కంఠాయపాలెం ఫతేపురం, పోలెపల్లి,మాటేడు, చెర్లపాలెం, గోపాలగిరి, చీకటాయపాలెం, హరిపిరాల, కర్కాల, వెంకటాపురం, అమర్ సింగ్ తండా, దుబ్బ తండా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ శాసనసభాపతి సిరికొండ మధు సూదన చారి పాల్గొని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ తెలంగాణ ప్రజల ప్రయోజనాలు మనోభావాలు కాపాడడం కోసం బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని, తెలంగాణలో అభివృద్ధి సంక్షేమం కొనసాగాలని లేనిపక్షంలో ప్రజల పక్షాన పోరాటం చేస్తామని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 4నెలల లోపే బీఆర్ఎస్ లేని లోటు కనబడుతుందని అన్నారు.. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 8 నుండి 10 సీట్లు వస్తున్నాయి అని సర్వేలు చెబుతున్నాయి. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ నుండి ఉద్యమకారుడు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలకు ఎందుకు ఓటు వెయ్యాలి, కడియం శ్రీహరి బీఆర్ఎస్ పార్టీకి చేసిన మోసానికి శాశ్వతంగా తన రాజకీయ సమాధి తప్పదు అని హెచ్చరించారు. మోసం చేసిన వాళ్లని ఓటుతో సమాధానం చెప్పాలి అని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ రాగానే రైతులు, నేతన్న ఆత్మహత్యలు, కరెంట్ పోవుడు, మోటార్లు కాలుడు మొదలయ్యాయి అన్నారు. కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీలు నెరవేరాలంటే బీఆర్ఎస్ గెలవాలని అన్నారు.

విష జ్వరాలతో అల్లాడుతున్న గ్రామం

తెలంగాణం, మంగపేట (మే 02): విషజ్వరాలు వచ్చి ఇంటికి ఇద్దరు ముగ్గురు చొప్పున మంచం పడుతున్న ఇటు వైపు చూసిన వైద్య అధికారులే కరువైయ్యారని మానవ హక్కుల సంఘం గ్రామ అధ్యక్షులు గాజ నరసింహ రావు అన్నారు. మంగపేట మండలం రమణక్కపేట గ్రామంలో తీవ్ర ఎండలకు తోడు విష జ్వరాలతో ప్రజల బెంబేలు ఎత్తు తున్నారు. గ్రామంలో ఏ ఇంటిలో చూసిన ఒకరు ఇద్దరు విష జ్వరల బాధితులు ఉన్నారని 15 కుటుంబాలు మంచన పడి ఉన్న వారిని కనీసం ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు పట్టించుకోవడం లేదు. ప్రైవేట్ హాస్పిటల్ కు వెళ్లడం కోసం నిరు పేదలు వేల రూపాయలు అప్పు చేసుకొని వెళ్తున్నరు ఇదే అదునుగా భావించి ఏఆర్ పిలు టెస్టు మందుల పేరుతో అందినకాడికి దోచుకుంటున్నారని అన్నారు. వెంటనే జిల్లా వైద్య అధికారులు గ్రామాలలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి ఉచితంగా టెస్ట్ లు చేసి మందులు అందజేయలని మానవ హక్కుల సంఘం గ్రామ అధ్యక్షులు గాజ నరసింహ రావు అన్నారు.

మైనారిటీ నాయకులతో సమావేశమైన ఎమ్మెల్యే

తెలంగాణం, కుత్బుల్లాపూర్, (మే 02): చింతల్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని ఈనెల 6వ తేదీన మైనారిటీ నాయకులతో కలిసి నిర్వహించే సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద హాజరవ్వనున్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు మహమ్మద్ రఫీ, మక్సూద్ అలీ, డాక్టర్ హు స్సేన్, యూసుఫ్, సలీం జావిద్ బేగ్, ఇబ్రహీం ఖాన్, ఎండీ. ఫిరోజ్, మోయిజ్, అర్షద్, నదీమ్ రాయ్, శన్ను, మూసా ఖాన్, మంజూర్ అలీ తో పాటు ఇతర మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ బిడ్డను గెలిపిద్దాం

పూనెం సాయి దొర

తెలంగాణం, నూగూర్ వెంకటాపురం (మే 02) : మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ ఎన్నికల పర్యటనలో భాగంగా గోదావరి పరివాహక ప్రాంతమైనటువంటి వెంకటాపురం మండలంలో వివిధ గ్రామాల్లో ప్రచారం చేశారు. అనంతరం గొండ్వనా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొమరం రవి కుమార్ మాట్లాడుతూ. లంబాడీల వలన ఆదివాసీలు విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాలలో పూర్తిగా నష్టపోతున్నారని అన్నారు. ఆదివాసీల హక్కల రక్షణ కోసం అన్నారపు (మైపతి) అరుణ్ కుమార్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని తెలిపారు. అందుకే గెలిపించుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు. 4 లక్షలు ఓట్లు ఉన్న ఆదివాసీలకు ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా ఎంపీ టికెట్ ఇవ్వలేదు అందుకే బూర్జువా పార్టీలకు వ్యతిరేకంగా ఎంపీ ఎన్నికలల్లో స్వతంత్ర అభ్యర్థిగా సింహం గుర్తుతో ఎన్నికల బరిలో నిలుస్తున్న ఆయనను గెలిపించాలని అన్నారు. ఈ ప్రచారంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు పూనెం ప్రతాప్, ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకులు గట్టిపల్లి అర్జున్,సుమంత్, కుర్సం ఆదివాసీ గూడెం ప్రజలు పాల్గొన్నారు.

సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా దాసరి నర్సింగ్ రావు

తెలంగాణం, అబ్దుల్లాపూర్‌మెట్ (మే 02): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శిగా దాసరి నర్సింగ్ రావు నియామకం అయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నియామక పత్రాన్ని దాసరి నర్సింగ్ రావుకు అందజేశారు. తన నియామకానికి సహకరించిన ఏఐసిసి సేవాదళ్ ప్రెసిడెంట్ లాల్ జి దేశాయ్, టీపీసీసీ సేవాదళ్ ప్రెసిడెంట్ మిద్దెల జితేందర్, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మల్ రెడ్డి రామ్ రెడ్డి, కొత్తపల్లి జైపాల్ రెడ్డికి నర్సింగ్ రావు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నర్సింగ్ రావు మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చెవుల స్వప్న చిరంజీవి,దండెం రాజశేఖర్ రెడ్డి, సిద్దంకి. కృష్ణా రెడ్డి, గంటా శ్రీనివాస్ రెడ్డి, వద్దేపల్లి విజేందర్ రెడ్డి, మజ్జిగ. లక్ష్మారెడ్డి, పసుల రాజేందర్, పండుగుల రాజు,బోర సురేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

తెలంగాణం, రుద్రంగి, (మే 02) : కరీంనగర్ నుండి పోటి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ గెలుపు కోసం ఆహర్నిషలు కృషి చేయాలని ఎంపిపి గంగం స్వరూప మహేష్ అన్నారు. గురువారం ఎంపి అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆమే ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భముగా ఎంపిపి మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి, ప్రజలను మోసం చేసిన రేవంత్‌రెడ్డి మీద ప్రజలకు అపనమ్మకం ఏర్పడిందని చెప్పారు. తెలంగాణలో మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. కొంతమంది నాయకులు పార్టీని వీడినంతా మాత్రాన ఎలాంటి నష్టం ఉండదని చెప్పారు. ఎలాంటి ఒత్తిల్లకు లోంగకుండా వినోద్ కుమార్ గెలుపు కోసం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ నాయకులు మంచే రాజేశం, మాడిశెట్టి ఆనందం, నాగులపెల్లి రవీందర్, అల్లూరి గంగారెడ్డి, ఉప్పులూటి గణేష్, బొడ్డు మల్లయ్య ఎండీ బాబా తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ రోడ్ షో విజయవంతం చేయాలి

మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

తెలంగాణం, మంచిర్యాల మే 02): ఈనెల నాలుగవ తేదీన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్ షో విజయవంతం చేయాలని పిలుపునిస్తూ మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు ఇంట్లో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 4 వ తేదీన సాయంత్రం 5 గంటలకు కేసీఆర్ మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలో పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కి మద్దతుగా రోడ్ షో నిర్వహించనున్నారు. ఈ రోడ్ షో లో మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ప్రజలు, కార్మికులు బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో కాంగ్రెస్, బీజేపీ తప్ప వేరే పార్టీలు లేకుండా చేయాలని రెండు పార్టీలు కలిసి కుట్రలు చేస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఒక నేషనల్ ఛానల్ లోనే మోడీకి ఓటు వేయమని చెప్పడమే దీనికి నిదర్శనం అని అన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో బీఆర్ఎస్ పార్టీకి వస్తున్న ఆదరణను డైవర్ట్ చేయడానికి మతం, రిజర్వేషన్లు అంటూ కొత్త డ్రామాలు తెర తీస్తున్నరు. బడే మియా మోడీ చోటే మియా రేవంత్ మూలాఖత్ అయి పెద్దపల్లిలో బలహీన మైనా అభ్యర్థిని బరిలో నిలిపారని అన్నారు. 26 సంవత్సరాలు సింగరేణి కార్మికుల తరఫున పోరాటం చేసిన కార్మిక బిడ్డ కొప్పుల ఈశ్వర్ ని భారీ మెజారిటీతో ఆశీర్వదించాలని కోరారు. కేసీఆర్ ది కుటుంబ పాలన అని విమర్శించిన కాంగ్రెస్ పెద్దలు ఒకే పార్లమెంటు నియోజకవర్గంలో వివేక్, వినోద్ ఇద్దరికి ఎమ్మెల్యేలు ఇప్పుడు పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా వివేక్ కొడుకుకు టికెట్ ఇవ్వడం కుటుంబ పాలన, రాచరిక పాలన కాదా అన్నారు. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో, కాంగ్రెస్ పార్టీలో వేరే దళితులు లేరా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోదీ బహిరంగ సభను విజయవంతం చేయండి

ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు

తెలంగాణం, రుద్రంగి, (మే 02): రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో బీజేపీ మండల అద్యక్షుడు అల్లూరి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండల సమావేశం నిర్వహించి, ఇంటి ఇంటికి తిరుగుతూ మోడీ సభకు తరలిరావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అద్యక్షుడు అల్లూరి అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ సభ కి పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని, 3వ సారి ప్రధాన మంత్రిగా మోడీ, 2వ సారి ఎంపీగా బండి సంజయ్ గారిని గెలిపించాలని కోరారు. అనంతరం బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేష్ మాట్లాడుతూ.. 8వ తేదీన దక్షిణ కాశిగా పేరు గాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధికి ప్రధాని మోడీ వస్తున్నారని తెలిపారు. ఈ సభకు యువతి యువకులు, విద్య వేత్తలు, మేధావులు, మహిళలు, యువజన సంఘాలు, కుల సంఘాలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం రవీందర్, మీసాల రవీందర్, మోతే నితిన్, నేవూరి కిషన్, గసికంటి సురేష్, పండుగు గంగాధర్, పడాల నరేష్, కంటే నవీన్, ఊరడి మధు తదితరులు పాల్గొన్నారు.

మల్లూరు హేమచల దేవస్థానం ఈఓగా మహేష్

తెలంగాణం, మంగపేట (మే 02)

ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సత్యనారాయణ ఆరోగ్యం బాగాలేక అనారోగ్యం కారణంగా రెండు నెలలు సెలవు పెట్టారు. మే 19 నుంచి 28 వరకు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి గుట్ట మీద బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. గత ఈఓ సెలవు కారణంగా ప్రస్తుత పాలకవర్గం సమావేశం అయి భూపాలపల్లి జిల్లా కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి మహేష్ కు అదనంగా మల్లూరు శ్రీ హేమచల లక్ష్మి నరసింహస్వామి కార్యనిర్వహణ అధికారిగా ఇన్చార్జి బాధ్యతలు అప్పజెప్పడం జరిగింది.

మట్టిలో మాణిక్యం నిహారిక

తెలంగాణం, వికారాబాద్ (మే02)

వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న గుముడాల నిహారిక డాటర్ ఆఫ్ నర్సింలు వనజ పదవ తరగతి ఫలితాలలో 9.2 జిపిఏతో మండల సెకండ్ టాపర్ గా నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థిని నిహారికను అభినందిస్తూ సన్మాన కార్యక్రమంలో పాల్గొని స్థానిక మాజీ సర్పంచ్ శిరీష రమేష్, రిటైర్డ్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం ప్రభాకర్ సార్ శాలువాతో పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు దేశ భవిష్యత్తు ఒక తరగతి గదిలోనే ఉందని విద్యార్థులు తలుచుకుంటే దేన్నైనా సాధిస్తారని అన్నారు. మంచి మార్కులు సాధించి మట్టిలో మాణిక్యంగా పేదింటి బిడ్డలు ఆణిముత్యాలు లాగా మెరుస్తారని తెలిపారు. ఆడబిడ్డలు అన్ని రంగాల్లో రాణిస్తూ పురుషులకు దీటుగా ఉద్యోగాలు చేస్తున్నారు. సైంటిస్టులుగా పైలెట్ అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. ఆడబిడ్డలను తప్పకుండా చదివించాలని వారు కోరారు. నిహారిక దౌల్తాబాద్ మండలానికి దౌల్తాబాద్ గ్రామానికి మంచి పేరు తెచ్చిందని అన్నారు. ముందు ముందు ఉన్నత చదువులతో మరిన్ని ర్యాంకులు సాధించి ఐఏఎస్ ఐపీఎస్ డాక్టర్ ఇంజనీరింగ్ వంటి గోల్స్ పెట్టుకుని ఉద్యోగం సాధించాలని మనస్ఫూర్తిగా అభినందించారు.

కార్యకర్తలకి దిశా నిర్దేశం

తెలంగాణం ఖమ్మం (మే 02): ఖమ్మం కార్పొరేషన్ టూ టౌన్ బిఆర్ఎస్ పార్టీ బూత్ లెవెల్ కమిటీ సభ్యులతో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు జిల్లా పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అభ్యర్థి నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ బూత్ కమిటీ సభ్యులకు డివిజన్ నాయకులకు, కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివిధ విషయాలను దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, టూ టౌన్ కార్పొరేటర్ లు శ్రీవిద్య పగడాల, శీలంశెట్టి వీరభద్రం, దోరేపల్లి శ్వేత, మోతారపు సుధాకర్, ఉద్యమకారులు సుబ్బారావు, పొన్నం వెంకటేశ్వర్లు, బుర్రి వినయ్, మరియు డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, బూతులు కమిటీ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పలు పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

తెలంగాణం, ములుగు (మే 02)

ములుగు జిల్లా వాజేడు మండలంలోని కాంగ్రెస్, బిజెపి, బీఎస్పీ, ముఖ్య నాయకులు ములుగు నుంచి నాగర్ కర్నూల్ జిల్లా మంగలూరు ప్రాంతానికి వెళ్లి బీ ఆర్ ఎస్ జిల్లా నాయకులు జంపన్న ఆధ్వర్యంలో ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో బీ ఆర్ ఎస్ కండువాను కప్పుకున్నారు. జంపన్న మాట్లాడుతూ. ఏ ఆపద వచ్చిన బీ ఆర్ ఎస్ పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుంది అని వాళ్లకు భరోసా ఇచ్చాడు. అదే విధంగా పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత నీ భారీ మెజారిటీతో గెలిపించడానికి మన మందరం కృషి చేయాలి అని అన్నారు. ఎలక్షన్ అనంతరం బిఆర్ఎస్ లోకి భారీ చేరికలు ఉంటాయని వివరించారు.

ప్రశ్నించే గొంతుక పార్లమెంట్ లో ఉండాలి

బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్

తెలంగాణం, హుజురాబాద్(మే 02): కరీంనగర్ గడ్డ పై ఈసారి గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమనిబిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గం లోని పెద్దపాపయ్యపల్లె, కందుగుల, కనుకులగిద్ద, జూపాక, రాంపూర్, రంగాపూర్ గ్రామాలలో మాజీ ఎమ్మెల్సీ నారాదసు లక్ష్మణ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ...వినోద్ కుమార్ కరీంనగర్ జిల్లా కి చాలా జాతీయ రహదారుల ఏర్పాటు కోసం కృషి చేశారని అన్నారు. పార్లమెంట్ లో ప్రజల సమస్యలపై అత్యధిక సార్లు ప్రశ్నలు అడిగిన నాయకుడు వినోద్ కుమార్ అని గుర్తు చేశారు. బండి సంజయ్ కి 2019 ఎన్నికల లో ఓటేసి గెలిపిస్తే ఇంతవరకు చేసిందేమీ లేదన్నారు.మరో సారి బీజేపికి ఓటు వేసి మోసపొద్దని అన్నారు.

ప్రచారంలో పొంగులేటి సతీమణి

తెలంగాణం, అశ్వారావుపేట, (మే 02)

తిరుమలకుంట, మామిళ్ళవారిగూడెం, ఆసుపాక పంచాయతీలలోని గ్రామాలలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పొంగులేటి మాధురి రెడ్డి ఆ గ్రామాలు చేరుకున్నారు. ముందుగా పలు దేవాలయాలను సందర్శించి కాంగ్రెస్ పార్టీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామ్ రెడ్డి విజయం కొరకు స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో అశ్వారావుపేట మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు, మహిళానాయకులు, ప్రజా ప్రతినిధులతో కలసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురామ్ రెడ్డిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురి రెడ్డి ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వేసవి క్రీడా శిబిరం ప్రారంభం

తెలంగాణం, మందమర్రి (మే 02)

డబ్లుపిఎస్ అండ్ జిఏ ఆధ్వర్యంలో వాలీబాల్, బాస్కెట్ బాల్, ఫుట్ బాల్, అథ్లెటిక్స్ సమ్మర్ కోచింగ్ క్యాంపు లను మందమరి ఏరియాలోని రామకృష్ణాపూర్, సోమగూడెం, బెల్లంపల్లి, మందమర్రి ఏరియాలో గురువారం సాయంత్రం మందమరి ఏరియాలోని సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో మందమరి ఏరియా జనరల్ మేనేజర్ ఏ .మనోహర్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఆటల ద్వారా పిల్లలకు దృఢత్వంతో పాటు ఆరోగ్యం, మానసిక ఉల్లాసం కలిగిస్తుందని అన్నారు. అలాగే మీ కొరకు అనుభవజ్ఞులైన కోచ్ లను కూడా నియమించడం జరిగింది. కావున మీరు చక్కగా నేర్చుకోవాలని అన్నారు. ఈరోజు నుండి 25 రోజులు క్రీడా శిక్షణ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.పిల్లలందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ ఆంజనేయులు, సి ఎం ఓ ఏ ఐ అధ్యక్షులు రమేష్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, క్రీడల గౌరవ కార్యదర్శి ఎం. కార్తీక్, క్రీడల సమన్వయకర్త ఏ. రవికుమార్, జనరల్ కెప్టెన్ టి .చిన్నయ్య,గ్రౌండ్ ఇంచార్జ్ నస్పూర్ తిరుపతి, పిఈ టి లు, పిల్లలు పాల్గొన్నారు.

భౌతికకాయానికి నివాళులర్పించిన మెచ్చా

తెలంగాణం, భద్రాద్రి కొత్తగూడెం (మే 02) : భద్రాద్రి కొత్తగూడెంజిల్లా దమ్మపేట మండలం సిపిఐ నాయకులు యార్లగడ్డ భాస్కర్ రావు గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం తన స్వగృహంలో స్వర్గస్థులు అయినారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే దమ్మపేటలో వారి స్వగృహానికి వచ్చిన అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు యార్లగడ్డ భాస్కరరావు భౌతికాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనమైన నివాళులర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి భౌతికకాయాన్ని సందర్శించిన వారిలో రావు జోగేశ్వరరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, యార్లగడ్డ బాబు, దారా మల్లికార్జున్ రావు, దారా యుగంధర్, ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు, అబ్దుల్ జిన్నా, యార్లగడ్డ శ్రీను, పిట్టల లాలు తదితరులు ఉన్నారు.

ఇసుక లారీ ఢీ కొట్టడంతో ఫోటో గ్రాఫర్ మృతి

తెలంగాణం, మంగపేట (మే 02) : ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన ఫోటో గ్రాఫర్ బందెల సాంబయ్య (30) ఇసుక లారీ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఏటూరునాగారం మండలం జీడివాగు వద్ద స్కూటర్ పై వస్తున్న సాంబయ్యని వేగంగా వస్తున్న ఇసుక లారీ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.